E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక

విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 129 (కాంప్లిమెంటరీ కాపీ) 19-3 - 2024 పేజీలు : 14

Digital Edition

# గవర్నర్ రాజీనామా



- ధృవీకరించిన రాజ్‌భవన్ వర్గాలు
- రాష్ట్రపతికి రాజీనామా లేఖ సమర్పణ
- రానున్న ఎన్నికల్లో తమిళనాడు నుంచి పోటీ

## సోనియాగాంధీ, ప్రియాంక గాంధీలను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

టెన్ జన్‌పథ్‌కు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై వారి మధ్య చర్చ

ప్రియాంక గాంధీని కలిసిన ఫొటోను షేర్ చేసిన రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ, ప్రియాంకగాంధీతో భేటీ అయ్యారు. ఈ రోజు ముంబై నుండి నేరుగా ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డి టెన్ జన్‌పథ్‌కు వెళ్లారు. అక్కడే ఉన్న రాహుల్ గాంధీతోనూ ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఇచ్చిన హామీలు... అమలు చేసిన హామీలపై వారితో చర్చించినట్లుగా తెలుస్తోంది.తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కూడావారితో చర్చించారనీ తెలుస్తోంది. లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై కూడా వారి మధ్య చర్చ జరిగింది. రేపు కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ సమావేశమై అభ్యర్థులను ఖరారు చేయనుంది.



## శక్తిపై పోరాట వ్యాఖ్యల వక్రీకరణ

మోడీ తీరుపై మండిపడ్డ రాహుల్



'శక్తి'పైనే పోరాటం అంటూ తాను చేసిన వ్యాఖ్యలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వక్రీకరించారని రాహుల్ గాంధీ అన్నారు. ముంబైలో రాహుల్ సోమవారంనాడు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన నేపథ్యంలో ఆయన తన వ్యాఖ్యలను సమర్ధించుకున్నారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తన వాదన వినిపించారు. మోదీ నా మాటలు ఇష్టపడరు. ఆయన నా మాటలు వక్రీకరించేందుకు, అర్ధం మార్చిచెప్పేందుకు ప్రయత్నించారు. ఎందుకంటే...ఆయనకు నేను లోతైన సత్యాన్ని చెప్పిన విషయం బాగా తెలుసు' అని రాహుల్ అన్నారు. ఎవరిమీదైతే తాము పోరాటం సాగిస్తున్నామో దానినే శక్తి అని తాను సంబోధించానని, ఆ శక్తి మోదీనే అని అన్నారు. ఆ శక్తి భారతదేశ వాణిని, సంస్థలను, సీబీఐ, ఐటీ శాఖ, ఈడీ, ఎన్నికల కమిషన్, మీడియా, పరిశ్రమలు, రాజ్యాంగ వ్యవస్థను తమ చెప్పుచేతుల్లో పెట్టుకుంటోందని వ్యాఖ్యానించారు. ఆ పవర్‌తోనే నరేంద్ర మోదీ వేలకోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తుండగా, స్వల్పమైన రుణాలను కూడా తీర్చలేక రైతులను ఆత్మహత్యలకు ప్రేరేపిస్తోందని విమర్శించారు. 'శక్తి' వ్యాఖ్యల వివాదం ముంబైలో ఆదివారం జరిగిన 'భారత్ జోడో న్యాయయాత్ర' ముగింపు సమావేశంలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, మోదీపై పోరాటం వ్యక్తిగతం కాదన్నారు. శక్తి(అధికారం)కి వ్యతిరేకంగా తాము పోరాడుతున్నామని, ఇక్కడ శక్తి అంటే ఏమిటనే ప్రశ్న ఉందని అన్నారు. రాజు (మోదీ) ఆత్మ ఈవీఎంలు, ఈడీ, సీబీఐ, ఆదాయం పన్ను సంస్థల్లో ఉందని, అవి లేకుండా గెలవలేరని విమర్శించారు. ఆయన వ్యాఖ్యలను ప్రధాన మంత్రి మోదీ తెలంగాణలోని జగిత్యాలలో సోమవారం జరిగిన ర్యాలీలో తిప్పికొట్టారు. తమ పోరాటం శక్తితోనేనంటూ 'ఇండి' కూటమి చెబుతోందని, తన వరకూ ప్రతి తల్లి, చెల్లి, కూతురు అంతా శక్తిస్వరూపాలేనని, శక్తి రూపంలో వారిని ఆరాధిస్తానని, తాను భరతమాత ఆరాధకుడినని చెప్పారు. ఈ శక్తిని అంతం చేస్తామంటూ 'ఇండి' కూటమి సవాలును ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు.

లిక్కర్ కేసుతో ఢిల్లీకి చేరిన

తెలంగాణను దోచుకున్న వారిని

## ఎవ్వరినీ వదిలిపెట్టం...

తెలంగాణ వికాసం కోసం బిజెపికి ఓటేయండి

తాను మహిళా శక్తిని నమ్ముకున్నాను

రోజురోజుకు పెరుగుతున్న బిజెపి బలం

మూడోసారి గెలుపు బిజెపిదే

కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ అవినీతి పార్టీలే

కవిత కేసుపై జగిత్యాల సభలో ప్రధాని మోడీ ప్రస్తావన



## 400 సీట్లతో విజయం సాధిస్తాం

కర్నాటకు ను ఎటిఎంగా

మార్చిన కాంగ్రెస్

కన్నడనాట ప్రచారంలో ప్రధాని మోడీ

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో

## పరువు తీసారు

తెలంగాణను దోచుకున్న కెసిఆర్ కుటుంబం

హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టబోమన్న లక్ష్మణ్

## రష్యా అధ్యక్షుడుగా పుతిన్

మరోమారు ఘన విజయం

మరో ఆరేళ్లపాటు

అధ్యక్షభవనంలో పుతిన్

అత్యధిక కాలం అధ్యక్షుడిగా

కొనసాగిన చరిత్ర





# కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదు

## గునుగుల స్వరూప రెడ్డి కాంగ్రెస్ మహిళా నాయకురాలు

కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు గునుగుల స్వరూప రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. శాంతినగర్ గ్రామానికి చెందిన సిపిఐ నాయకుడు, మాజీ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీపై కాంగ్రెస్ పార్టీ నాయకులు పై శనివారం నాడు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కోదాడ నుండి ఖమ్మం వరకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 365/ఏ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా శాంతినగర్ లోని సుమారు 70 ఇళ్లను తొలగించారని ఇట్టి ఇళ్లకు పూర్తిగా నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించినప్పటికీ మాజీ సర్పంచ్ తన ఇంటిని మాత్రం కొంతమేర తొలగించకుండా అడ్డుపడటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. నిబంధనల ప్రకారం 100% ఇంటికి పూర్తిగా నష్ట పరిహారం అందిపుచ్చుకొని కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఇంటిని తొలగించకుండా అడ్డుపడటమే కాకుండా కాంగ్రెస్ పార్టీపై, పార్టీ నాయకులు పై బురద జల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# మృతురాలి కుటుంబానికి ఎం జె ఆర్ ఆర్థిక సహాయం

ఉర్కొండ మండలంబి ఊర్కొండ పెట్‌బి గ్రామానికి చెందిన లిశరిఫా బేగం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఊర్కొండ పెట్ మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ ద్వారా ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు,జననేత, ముచ్చర్ల జనార్దన్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతపం తెలిపి తక్షణ సహాయం అంతక్రియలు ఖర్చులకోసం 5,000-/ రూపాయల లిఊర్కొండపెట్ మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ ద్వారా వారి కుటుంబ సభ్యులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో.. రాజేష్ చారి. %వి%. శ్రీశైలం మోటపురం ఆంజనేయులు. తాళ్ల శివ గౌడ్.బాలు గౌడ్ .ఎండి యూసుఫ్ . సాటు రాజేష్. ఆలకుంట మల్లేశ్. తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణను వదిలి వెళ్లడం బాధగానే ఉంది

## చెన్నైకి బయలుదేరుతా తమిళసై వ్యాఖ్యలు

తెలంగాణను వదిలి వెళ్లడం కొంత బాధగానే ఉన్నా..ప్రజాసేవ కోసం వెళ్లక తప్పడం లేదని గవర్నర్ పదవికి రాజీనామా చేసిన తమిళిసై సౌందర్ రాజన్ వెల్లడించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి చెన్నైకి వెళ్తున్న సమయంలో తన రాజీనామాపై తమిళిసై స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రజా సేవ కోసం తిరిగి వెళ్తున్నానని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు. తాను ఎప్పటికీ తెలంగాణ సోదరినే. తనపై చూపిన ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు అని తమిళిసై పేర్కొన్నారు. తమిళనాడులోని చెన్నై సెంట్రల్ లేదా తూత్తుకుడి ఎంపీ స్థానం నుంచి తమిళిసై పోటీ చేసే అవకాశం ఉంది. లేదంటే పుదుచ్చేరి ఎంపీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఆమె ఎక్కడ్నుంచి పోటీ చేస్తారనే అంశానికి త్వరలోనే తెరపడనుంది. 2019 సెప్టెంబర్ 8న తెలంగాణ గవర్నర్‌గా తమిళిసై నియమితులయ్యారు. ఆ తర్వాత పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు చేపట్టారు. కాగా, తమిళిసై సౌందర రాజన్ 20 ఏళ్లకు పైగా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. బీజేపీలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణ చెన్నై పార్లమెంట్ స్థానం నుంచి ఆమె పోటీ చేసి ఓడిపోయారు. 2006లో రాధాపురం నియోజకవర్గంలో 2011లో వెలచ్చేరి, 2016లో విరుగంపాక్కం నియోజకవర్గంలో పోటీ చేశారు. కానీ గెలవలేదు.

# నల్లగొండలో కరోనా కలకలం

జిల్లాలో మరోమారు కరోనా కలకలం రేపింది. ఇప్పటి వరకు 14 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గాంధీ ఆసుపత్రిలో వీరికి చికిత్స కొనసాగుతోంది. కాగా.. మరో ఏడుగురి రిపోర్టులు పెండింగ్‌లో ఉన్నాయి. నెగటివ్ వచ్చిన వారిని అధికారులు క్వారెంటైన్‌కు తరలిస్తున్నారు. జిల్లాలో 52 మందికి జియో ట్యాగింగ్ ఇచ్చారు. పాజిటివ్ వచ్చిన ఏరియాల్లో ఫెన్సింగ్‌లతో రాకపోకలను అధికారులు నిషేధించారు.

## లోక్‌సభ అభ్యర్థుల పేర్లను ప్రకటించిన ఒవైసీ

: లోక్‌సభ ఎన్నికల తేదీల ప్రకటనతో రాజకీయ పార్టీలన్నీ యాక్టివ్‌గా మారాయి. ఎన్నికల ప్రకటన తర్వాత ఆల్ ఇండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) కూడా యాక్టివ్‌గా మారింది. ఇదిలా ఉండగా వచ్చే ఎన్నికలకు ముగ్గురు అభ్యర్థులను పార్టీ ప్రకటించింది. ఇందులో పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ కూడా ఉన్నారు. అభ్యర్థుల పేర్లను ప్రకటించిన ఒవైసీ, ఔరంగాబాద్ నుంచి ఏఐఎంఐఎం అభ్యర్థిగా ఇంతియాజ్ జలీల్, కిషన్‌గంజ్ నుంచి అక్తరుల్ ఇమాన్ పోటీ చేస్తారని చెప్పారు. అదే సమయంలో ఒవైసీ స్వయంగా హైదరాబాద్ నుంచి ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర అభ్యర్థులపై పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చర్చిస్తున్నారని.. త్వరలో అక్కడ అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామని చెప్పారు. బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల్లో ఏఐఎంఐఎం నుంచి ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తుందనే దానిపై ఒవైసీ ప్రస్తుతానికి చెప్పలేదు. గతంలో సయ్యద్ ఇంతియాజ్ జలీల్ మాట్లాడుతూ మహారాష్ట్రలో ఆరు స్థానాల్లో పార్టీ పోటీ చేస్తుందని చెప్పారు. ముంబై, ఛత్రపతి శంభాజీనగర్, నాందేడ్, ధూలేతో పాటు మహారాష్ట్రలోని తూర్పు ప్రాంతంలోని విదర్భ నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థులను బరిలోకి దించనుంది. బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర అభ్యర్థులపై పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చర్చిస్తున్నారని, త్వరలో అక్కడ అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామని చెప్పారు. బీహార్‌లోని 11 స్థానాల్లో తన అభ్యర్థులను నిలబెట్టనుంది. దీంతో పాటు ఈసారి ఉత్తరప్రదేశ్‌లో కూడా పార్టీ తన హస్తాన్ని చాటనుంది. బీహార్, యూపీ ఎన్నికల్లో పోటీ చేస్తానని ఒవైసీ ప్రకటించడంతో ఇండియా కూటమిలో భయాందోళనలు నెలకొన్నాయి.

మొదటి పేజీ తరువాయి

# గవర్నర్ రాజీనామా

గవర్నర్ పదవికి తమిళిసై సౌందరరాజన్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి కూడా రాజీనామా చేశారు. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు నుంచి తమిళసై పోటీ చేస్తారని తెలుస్తున్నది. చెన్నై సెంట్రల్ లేదా తూత్తుకూడి నుంచి బీజేపీ టికెట్ ఇవ్వనున్నట్లు సమాచారం. 2014 నుంచి 2019, సెప్టెంబర్ వరకు తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా తమిళసై పనిచేసిన విషయం తెలిసిందే. అయితే గతకొంత కాలంగా తమిళిసై ప్రత్యక్ష రాజకీయాల్లో వస్తున్నారని ప్రచారం జరుగుతున్నది. 2019 సెప్టెంబర్ 8న తెలంగాణకు గవర్నర్‌గా తమిళిసై నియమితులయ్యారు. దీంతో ఈ పదవిని నిర్వహించిన తొలి మహిళగా నిలిచారు. ఆతర్వాత పుదుచ్చేరి ఇంచార్జ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు చేపట్టారు. తమిళిసై సౌందర రాజన్ 20 ఏళ్లకు పైగా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. బీజేపీలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణ చెన్నై పార్లమెంట్ స్థానం నుంచి ఆమె పోటీ చేసి ఓడిపోయారు. 2011లో వెలచ్చేరి, 2016లో విరుగంపాక్కం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేశారు. గవర్నర్ పదవి చేపట్టడానికి ముందు తమిళనాడు బీజేపీ చీఫ్‌గా వ్యవహరించిన ఆమె ఇప్పుడు అదే రాష్ట్రం నుంచి లోక్‌సభ బరిలోకి దిగనున్నారని సమాచారం. ఆమె రాజీనామాను రాజ్‌భవన్ కూడా ధృవీకరించింది. మూడేళ్ల పాటు తెలంగాణకు గవర్నర్‌గా వ్యవహరించిన తమిళిసై రాజీనామా తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. గత సీఎం కేసీఆర్ తో ఢీ అంటే ఢీ అన్న సమయంలో కూడా ఆమె రాజీనామా చేయాలని కూడా ఆమె చెప్పలేదు. తమిళిసై ప్రత్యక్ష రాజకీయాల్లోకి తిరిగి రావాలనుకుంటున్నారు. 2019లో తెలంగాణకు తమిళిసై గవర్నర్‌గా వచ్చారు. తెలంగాణ తొలి మహిళా గవర్నర్ తమిళిసై కావడం విశేషం. మూడేళ్లకు పైగా తెలంగాణలో గవర్నర్ గా విధులు నిర్వర్తించారు. గవర్నర్‌గా ఉండి రాజ్‌భవన్‌లో ప్రజాదర్బార్ నిర్వహించిన ఘనత కూడా తమిళిసైదే. రాజ్‌భవన్ ముందు ఫిర్యాదు బాక్స్ పెట్టిన తొలి గవర్నర్‌గా ప్రసిద్ధి చెందారు. గిరిజన విద్యార్థులకు అండగా నిలిచారు. తమిళనాడు లోక్‌సభ ఎన్నికల్లో ఆమె పోటీ చేయనున్నారని సమాచారం. చెన్నై సౌత్, తిరునల్వేలి, కన్యాకుమారిలో.. ఏదో ఒకచోట పోటీ చేసే యోచనలో ఉన్నారు. నాడార్ సామాజిక వర్గానికి చెందిన తమిళిసై తిరునల్వేలి, కన్యాకుమారి నుంచి పోటీ చేస్తారని కూడా టాక్ నడుస్తోంది. దీనికి కారణం అక్కడ సొంత సామాజికవర్గం ఎక్కువగా ఉండటమే.

మొదటి పేజీ తరువాయి

# ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో పరువు తీసారు

తెలంగాణలో అత్యధిక స్థానాలకు కైవసం చేసుకునేందుకు బీజేపీ పక్కా వ్యూహంతో ముందుకువెళ్తోంది. దీనిలో భాగంగా జగిత్యాల వేదికగా బీజేపీ విజయసంకల్ప సభను నిర్వహించింది. జగిత్యాల విజయసంకల్ప సభలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణను దోచుకున్నది చాలదన్నట్లు మద్యం కుంభకోణంతో తెలంగాణ పరువు తీశారని ధ్వజమెత్తారు. తెలంగాణ సమాజం తలదించుకునేలా..కేసీఆర్ కుటుంబం వ్యవహరించిందంటూ మండిపడ్డారు. పదేళ్ల కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుందని.. కేసీఆర్ కుటుంబం భారీగా అవినీతికి పాల్పడిందని తెలిపారు. తెలంగాణను దోచుకున్నది చాలక.. ఢిల్లీ వెళ్లి లిక్కర్ స్కామ్ చేశారంటూ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే నడుస్తోందని కిషన్‌రెడ్డి విమర్శించారు. వందరోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి.. మాట తప్పిందని మండిపడ్డారు. ఒకటో, రెండో గ్యారంటీలు అమలు చేసి.. మొత్తం చేశామని అబద్దాలు చెప్పడం కాంగ్రెస్‌కే చెల్లిందని ఆరోపించారు. గ్యారంటీల కాంగ్రెస్ మోసం చేసిందంటూ విమర్శించారు. నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకుసాగుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు నుంచి.. రామమందిరం నిర్మాణం వరకు ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు కాబోతుందని రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జగిత్యాలలో నిర్వహించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజయసంకల్ప సభలో ఆయన మాట్లాడారు. వంద రోజుల పాలనలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రేవంత్ కేసీఆర్‌ను మరిపిస్తున్నారని ఎ÷-దదెవా చేశారు.కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. వంద రోజులు గొప్ప పాలన అందిచా.. పీసీసీ చీఫ్‌గా తన సత్తా చూపిస్తానంటున్నారని.. ఇదే మాటకు రేవంత్ కట్టుబడి ఉండాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 14 సీట్లు గెలుస్తామని కాంగ్రెస్ చెబుతోందని.. ఈ సవాల్‌కు రేవంత్ కట్టుబడాలని లక్ష్మణ్ కోరారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలను రెఫరెండంగా తీసుకుని రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత తీసుకోవాలన్నారు. దేశంలో కాంగ్రెస్ లేదని, రానున్న రోజుల్లో తెలంగాణలోనూ ఆ పార్టీ కనిపించదని ఎంపీ లక్ష్మణ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందన్న రేవంత్ ఆరోపణలు అవాస్తవమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తాము పడగొట్టబోమని, పడిపోతే కాపడబోమని చెప్పారు. తాము గేట్లు తెరిచామంటున్నారని.. జాగ్రత్తగా చూసుకోవాలని.. మీ ఎమ్మెల్యేలు పారిపోయేలా ఉన్నారు కాపాడుకోవాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని, డబుల్ ఇంజిన్ సర్కార్ రాబోతుందన్నారు.

మొదటి పేజీ తరువాయి

# అవినీతి డబ్బు

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను ఓడించి తెలంగాణ వికాసం కోసం బీజేపీకి ఓటు వేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని జగిత్యాలలో జరిగిన విజయసంకల్ప సభలో మోదీ మాట్లాడారు. తెలంగాణలో బీజేపీకి రోజురోజుకి ఆదరణ పెరుగుతోందన్నారు. మే13న తెలంగాణ ప్రజలు చరిత్ర సృష్టిస్తారని.. వికాసం కోసం బీజేపీకి ఓటు వేయాలన్నారు. జూన్4న వచ్చే ఫలితాల్లో ఎన్డీయే 400 సీట్లు గెలవాలని ఆకాంక్షించారు. తనకు మద్దతుగా నిలవాలంటే తెలంగాణలో కూడా సీట్లు గెలవాల్సి ఉందని అన్నారు. ప్రజలంతా తనకు మద్దతు కోసం బిజెపిని గెలిపించాలన్నారు. కరీంనగర్ నుంచి బండి సంజయ్‌ను, నిజామాబాద్ నుంచి ధర్మపురి అర్వింద్‌ను, పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్‌లను గెలిపించాలని ప్రధాని పిలుపునిచ్చారు. వారిని ప్రజలకు పరిచయం చేశారు. విపక్షాల ఇండియా కూటమిలో ఐక్యత లేదన్నారు. కూటమిలో పార్టీలన్ని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారన్నారు. ముంబయిలో జరిగిన రాహుల్ గాంధీ న్యాయ జోడో యాత్రను ప్రస్తావిస్తూ.. విపక్షాల అనైక్యత ఆసభలో కనిపించిందని అన్నారు. రాహుల్‌గాంధీ శక్తిపై తమ పోరాటం అన్నారని.. శక్తి ఆశీర్వాదం ఎవరికి ఉందో జూన్ 4న తేలిపోతుందన్నారు. శక్తిని నాశనం చేయాలని విపక్ష కూటమి భావిస్తోందన్నారు. తెలంగాణ కలలను కాంగ్రెస్ నాశనం చేసిందన్నారు. కవిత అరెస్ట్‌పై మోదీ మొదటిసారి స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, అలాగే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కమిషన్లు తీసుకున్నారని ఆరోపించారు. ప్రధాని తన ప్రసంగంలో మహిళలపై ప్రసంశలు కురిపించారు. ఉమెన్ పవర్ చాలా శక్తివంత మైనదన్నారు. మహిళలంతా తమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలన్నారు. మహిళా శక్తిని కాంగ్రెస్ ప్రభుత్వం హేళన చేస్తోందని. మహిళలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి గౌరవం లేదని విమర్శించారు.తెలంగాణను బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకుందని ప్రధాని మోదీ విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే పని చేస్తోందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి ప్రభుత్వాలేనని విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ విచారణ చేయించడం లేదన్నారు. బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ కవర్ చేయాలని చూస్తోందని, తాము మాత్రం అవినీతి పరులను వదిలిపెట్టేది లేదని మోదీ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పని తనను తిట్టడమేనని ప్రధాని మోదీ విమర్శించారు. రోజంతా మోదీని తిట్టడానికి వాళ్ల సమయం కేటాయిస్తున్నారన్నారు. తెలంగాణ అభివృద్ధికి మోదీ గ్యారంటీ ఉందన్నారు. కుటుంబ పార్టీలను ప్రజలు దూరంగా పెట్టాలన్నారు. దేశాన్ని దోచుకోవడమే కుటుంబ పార్టీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని మోదీ ఆరోపించారు. తెలంగాణలో బిజెపికి మద్దతు పెరుగుతోందని కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు తగ్గుతుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు రాబోతున్నాయని, బిజెపికి 400పైగా సీట్లు రావడం ఖాయమని, బిజెపికి ఓటు వేయాలని తెలుగులో ప్రధాని మోడీ చెప్పారు. తెలంగాణలో బిజెపిని ఎంతగా గెలిపిస్తారో అంతగా తాను బలోపేతం అవుతానని, తెలంగాణలో బిజెపికి అధికారమిస్తే మరింతగా అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. పసుపు రైతుల కోసం పసుపు బోర్డు తీసుకొచ్చామని, తెలంగాణలో లక్ష కోట్ల విలువైన ధాన్యం కొన్నామని పేర్కొన్నారు. గత మూడు రోజుల్లో తాను తెలంగాణకు రావడం ఇది రెండోసారి అని, తెలంగాణ కోసం రూ. వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, తెలంగాణలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఇటీవల శ్రీకారం చుట్టామన్నారు. తెలంగాణ నలుమూలల నుంచి బిజెపికి మద్దతు పెరుగుతోందన్నారు. మాల్కాజ్‌గిరిలో బిజెపి ర్యాలీలో ప్రజలు భారీగా పాల్గొని మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. శక్తి రూపంలో మహిళలు తనని ఆశీర్వదించేందుకు వచ్చారని, ఇది తన భాగ్యమని, శక్తిస్వరూపులైన ప్రతి మాత, సోదరి, కుమార్తెల కోసం పూజారిగా ఉన్నానని, శక్తిస్వరూపులైన మహిళల రక్షణ కోసం తాను ప్రాణాలు అర్పించేందుకు సిద్ధంగా ఉన్నానని మోడీ స్పష్టం చేశారు. తాను భారతమాత పూజారిని అని పేర్కొన్నారు.ఆంగ్లేయులు, రజాకార్లతో పోరాడిన నేల ఇది అని ప్రశంసించారు. కాంగ్రెస్ తెలంగాణ ఆశలను నాశనం చేసిందని, తెలంగాణ ప్రజలను బిఆర్ఎస్ దోచుకొని ద్రోహం చేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ తెలంగాణను తమ ఎటిఎంలాగా మార్చుకుందని, తెలంగాణ డబ్బు ఇప్పుడు ఢిల్లీ చేరుతోందని దుయ్యబట్టారు. ఒక దోపిడీదారు? మరో దోపిడీదారుపై పోరాటం చేయలేదని ప్రజలకు తెలుసునన్నారు. బిఆర్ఎస్ దోపిడీపై కాంగ్రెస్ మౌనం వహిస్తోందని దుయ్యబట్టారు. కాళేశ్వరం దోపిడీని కాంగ్రెస్ ప్రశ్నించడం మానేసి, బిఆర్ఎస్‌ను కాంగ్రెస్ కాపాడుతోందని మోడీ ధ్వజమెత్తారు. తెలంగాణను దోచుకున్న వారిని తాము విడిచిపెట్టేది లేదు అని, కుటుంబ పార్టీలు దేశాన్ని దోచుకునేందుకు రాజకీయాలు చేస్తున్నాయని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఏ దోపిడీని పరిశీలించినా దాని వెనుక కుటుంబ పార్టీలే ఉన్నాయని, 2 జి స్పెక్ట్రమ్ కేసులో డిఎంకె పేరు బయటకు వచ్చిందని, అది కుటుంబ పార్టీ అని, నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పేరు బయటకు వచ్చిందని, అది కుటుంబ పార్టీ అని, ఇప్పుడు ఆ జాబితాలో కుటుంబ పార్టీ బిఆర్ఎస్ చేరిందని ధ్వజమెత్తారు. కుటుంబ పార్టీ అయిన బిఆర్ఎస్ కాళేశ్వరంలో అవినీతి చేసిందని, ఢిల్లీ మద్యం విషయంలోనూ బిఆర్ఎస్ అవినీతికి పాల్పడిందని ఆయన చురకలంటించారు. పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో బీఆర్ఎస్ ఆడుకుందని ప్రధాని మోదీ మండిపడ్డారు. తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన మోదీ బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజల్లో ఉత్సాహం నింపారు. ఈ సభకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, సీనియర్ నేతలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, ఇతర కీలక నేతలు హాజరయ్యారు. రాష్ట్రంలో బీజేపీకి మద్దతు పెరిగిందన్న మోదీ.. మే 13న తెలంగాణ ప్రజలు కొత్త చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు. 'దేశంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయం. భారత్ అభివృద్ధి చెందితేనే తెలంగాణలోనూ అభివృద్ధి జరుగుతుంది. బీఆర్ఎస్ పై ప్రజలకు ఉన్న ఆగ్రహం గత అసెంబ్లీ ఎన్నికల్లో బయటపడింది. తెలంగాణ అభివృద్ధికి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. మాకు అధికారం కంటే ప్రజా సంక్షేమమే ముఖ్యం.' అని మోదీ పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్ పని అయిపోతుందని మోదీ అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# రష్యా అధ్యక్షుడుగా పుతిన్

రష్యా అధ్యక్షుడిగా పుతిన్ మరోమారు పగ్గాలు చేపట్టనున్నారు. ఆయన ఎన్నిక లాంఛనం కానుంది. రష్యా అధ్యక్షుడిగా వ్లాదిమిర్ పుతిన్ మరోసారి ఘన విజయం సాధించారు. మూడు రోజులుగా జరుగుతున్న రష్యా అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ఆదివారం ముగిసింది. ప్రాథమిక ఫలితాల ప్రకారం పుతిన్‌కు రికార్డు స్థాయిలో 87.8 శాతం ఓట్లు లభించినట్లు తెలుస్తున్నది. 24 ప్రాంతాల్లో ఓట్ల లెక్కింపును చేపట్టిన మీదట ఈ విషయం తేలింది. దీంతో ఆయన ఐదోసారి దేశాధ్యక్ష పదవిని చేపట్టనున్నారు. మార్చి 15న ప్రారంభమైన ఎన్నికల పోలింగ్ మూడు రోజుల పాటు జరిగి 17న ముగిశాయి. 1999 నుంచి దేశ అధ్యక్షుడిగా కొనసాగుతున్న పుతిన్.. తాజా విజయంతో మరో ఆరేండ్లపాటు అదే పదవిలో ఉండనున్నారు. దీంతో రష్యాలో ఎక్కువ కాలం అధ్యక్షుడిగా పనిచేసిన వ్యక్తిగా జోసెఫ్ స్టాలిన్‌ను అధిగమించనున్నారు. కాగా, ఈ ఎన్నికల్లో పుతిన్‌తో కలిపి నలుగురు అధ్యక్ష పదవికి పోటీపడ్డారు. అయితే ప్రధాన ప్రద్యర్థి అయిన నావల్నీ ఎన్నికలకు ముందే చనిపోవడంతో ఆయనకు అసలు పోటీయే లేకుండా పోయింది.మూడు రోజులుగా జరుగుతున్న రష్యా అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ఆదివారం ముగిసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు దాదాపు 88శాతం ఓట్లు లభించినట్లు తెలుస్తోంది. 24 ప్రాంతాల్లో ఓట్ల లెక్కింపును చేపట్టిన మీదట ఈ విషయం తేలింది. అసమ్మతి గళాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తూ 24 ఏళ్ల పాలనను మరో ఆరేళ్లు కొనసాగింపజేసుకోవాలని పుతిన్ ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. చివరిరోజు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని, పుతిన్ విధానాలను వ్యతిరేకిస్తున్నవారు పోలింగ్ కేంద్రాలకు వచ్చి సంఘీభావం ప్రకటించాలని దివంగత విపక్ష నేత నావల్నీ మద్దతుదారులు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. పలు పోలింగ్ కేంద్రాల్లో దౌర్జన్యకాండ చోటుచేసుకుంది. కొన్నిచోట్ల బ్యాలెట్ పెట్టెల్లోకి ఇంకు, ఆకుపచ్చ రంగు యాంటీసెప్టిక్ ద్రావణాలను పోసేశారు. 16 నగరాల్లో 65 మంది నేతలు అరెస్టయ్యారు. బలమైన ప్రత్యర్థులు గానీ, బహిరంగంగా విమర్శించేవారు గానీ లేని కఠినమైన వాతావరణంలో ఎన్నికలు కొనసాగాయి. చివరిరోజు ఓటర్ల వెల్లువకు సంబంధించిన చిత్రాలు, వీడియోలను నావల్నీ మద్దతుదారులు సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. బెర్లిన్, పారిస్, మిలన్ తదితర నగరాల్లో ఉన్న రష్యా దౌత్య కార్యాలయాల్లో పెద్దఎత్తున ఓటర్ల సందడి కనిపించింది. మరోవైపు- ఉక్రెయిన్ నుంచి రష్యాపైకి డ్రోన్లు వెల్లువెత్తాయి.ఒకే పార్టీ లేదా వ్యక్తి దశాబ్దాల పాటు అధికారంలో కొనసాగడం ప్రజాస్వామ్య దేశాల్లో అరుదు. కానీ, పలు దేశాల పాలనా పగ్గాలు ఎక్కువకాలం కొందరి చేతుల్లోనే ఉండిపోతున్నాయి. తాజాగా జరిగిన రష్యా అధ్యక్ష ఎన్నికల్లో 87 శాతం ఓట్లతో పుతిన్ భారీ విజయం సాధించడం కూడా ఈ కోవలోకే వస్తుంది. తాజా ఫలితంతో మరో ఆరేళ్ల పాలనను ఆయన చేతుల్లోనే ఉంచుకోనున్నారు. గత 24 ఏళ్లుగా అధికారంలో కొనసాగుతోన్న ఆయన.. ఈ పదవీకాలం పూర్తయితే రష్యాను సుదీర్ఘకాలం పాలించిన నేతగా రికార్డు సృష్టించనున్నారు. ఈనేపథ్యంలో ఓ గూఢచారి నుంచి సుదీర్ఘకాలంగా దేశాన్ని పాలిస్తూ ఎదురులేని నేతగా పుతిన్ ఎదిగారు. పుతిన్ రష్యా పాలనా పగ్గాలు చేపట్టినప్పటినుంచి పలు దేశాల్లో అనేకమంది పాలకులు మారారు. ఆస్ట్రేలియన్ పార్లమెంట్‌లో అక్కడ మూడుసార్లు పాలకపక్షం మారగా, ఎనిమిది మంది ప్రధానులను చూసింది. అమెరికాలో ఐదుగురు అధ్యక్షులు మారారు. ఈ రెండున్నర దశాబ్దాల్లో బ్రిటన్‌కు ఏడుగురు వేర్వేరు ప్రధానులు వచ్చారు. భారత్‌లోనూ ముగ్గురు ప్రధానులు మారగా, మన్మోహన్ సింగ్, నరేంద్ర మోదీ పదేళ్ల చొప్పున అధికారంలో ఉన్నారు. న్యాయశాస్త్రం పూర్తిచేసిన పుతిన్.. 1975లో రష్యా గూఢచార సంస్థ కేజీబీలో చేరారు. 1991లో రాజకీయ ప్రవేశం చేసిన ఆయన.. సెయింట్ పీటర్స్‌బర్గ్ డిప్యూటీ మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు. 1998లో రష్యా సెక్యూరిటీ సర్వీస్‌కు అధిపతిగా అప్పటి అధ్యక్షుడు బోరిస్ యెల్సిన్ నియమించారు. 1999లో అప్పటి ప్రధాన మంత్రిని తొలగించిన యెల్సిన్.. 46 ఏళ్ల పుతిన్‌ను ఆ స్థానంలో భర్తీ చేశారు. ఆ తర్వాత కొన్ని నెలలకే ఆయన రాజీనామా చేయడంతో తాత్కాలికంగా అధ్యక్ష బాధ్యతలను పుతిన్ చేపట్టారు. అనంతరం 2000లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో గెలవడంతోపాటు 2004లో రెండోసారి ఆ బాధ్యతల్లో కొనసాగారు. రాజ్యాంగం ప్రకారం.. వరుసగా మూడోసారి అధ్యక్షుడిగా కొనసాగే అవకాశం లేకపోవడంతో 2008లో ప్రధాని పదవి చేపట్టారు. ఈ సమయంలోనే అధ్యక్ష పదవీకాలాన్ని ఆరేళ్లకు పెంచుతూ రాజ్యాంగ సవరణ చేశారు. మళ్లీ 2012లో మరోసారి అధ్యక్ష పగ్గాలు చేపట్టిన పుతిన్.. 2018లో నాలుగోసారి ఎన్నికయ్యారు. తాజాగా 2024 ఎన్నికల్లో గెలుపుతో ఐదోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న ఆయన.. మరో ఆరేళ్లు పాలించేందుకు సిద్ధమయ్యారు. ఇలా 1999లో తొలిసారి రష్యా పాలనా పగ్గాలు చేపట్టిన పుతిన్.. గత 24 ఏళ్లుగా ఆ దేశ ప్రధానిగా, అధ్యక్షుడిగా కొనసాగుతూనే ఉన్నారు. ఈ పూర్తి పదవీకాలం అధికారంలో కొనసాగితే.. 29ఏళ్లు సోవియట్‌ను పాలించిన జోసెఫ్ స్టాలిన్‌ను (1924 నుంచి 1953) అధిగమిస్తారు. దాంతో 200 ఏళ్లలో సుదీర్ఘకాలం రష్యాను పాలించిన నేతగా పుతిన్ రికార్డు సృష్టించనున్నారు.

# నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఓదెల మండల పరిషత్ సిబ్బంది

## శ్రీ రామకృష్ణ దేవాలయంలో ఘనంగా శ్రీవారిబ్రహ్మోత్సవాలు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామకృష్ణ దేవాలయంలో సోమవారం బ్రహ్మోత్సవాలుపురస్కరించుకొని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు సుర్కంటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు వేద పండితులు మొదటగా గణపతి పూజ పున్యవాచనం స్వామివారికి విశేపంచామృత అభిషేకం కార్యక్రమం నిర్వహించారు.అనంతరం స్వామివారికి సహస్ర పుష్పార్చన ద్వజారోహన కార్యక్రమం అనంతరం హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ ,దేవాలయ ప్రధాన కార్యదర్శి పాశం సంజయ్ బాబు, వాగిళ్ళ రామచంద్రం,సుర్కంటి కనకా రెడ్డి,ఆకుల శ్రీకాంత్,సెవగొని వెంకటేశం, ఉష్కాగుల రమేశ్,కొరగోని లింగుస్వామి, తోర్పునూరి శ్రీనివాస్ బడుగు మాణిక్యం, కానుగుశేఖర్,ముత్యాల మోహన్ రెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా మంద ప్రభాకర్

యాదాద్రి భువనగిరి మార్చి 18 ప్రజా గొంతుక ప్రతినిధి:



బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా మంద ప్రభాకర్. నియమితులైనారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల మండలాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్ ను సన్మానించిన గోపు ఐలయ్య యాదవ్...!



ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

పెద్దపల్లి జిల్లా అంతర్గా మండల్ మర్మ్మార్ గ్రామంలో మోర్ మర్మ్మార్ కొమురన్న జాతరను గత 64 సంవత్సరాల నుండి ఈ గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని, కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో ఏ విధంగానైతే పూజలు నిర్వహిస్తారో అదే విధంగా ఇక్కడ నిర్వహిస్తారని పూజారులు మరియు ఆలయ చైర్మన్ గోపు ఐలయ్య యాదవ్ అన్నారు వివిధ గ్రామాల నుండి 30 వేల మంది సందర్శించారని తెలిపారు చాలా విశిష్టమైన పూజలు ఇక్కడ నిర్వహించడం జరుగుతుందని మురుమూర్ కొమురవెల్లి మల్లన్న కోరిన కోరికలను తీర్చే దైవమని పలు గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతోటి కొమురవెల్లి మల్లన్నకు బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకుంటారు ఎక్కడ లేని విధంగా కళ్యాణాన్ని ఇక్కడ నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ గోపు ఐలయ్య యాదవ్ తెలిపారు. కళ్యాణ అనంతరం రామగుండం నగర యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి లింగయ్య యాదవ్ లను ఆలయ ప్రాంగణంలో గోపు ఐలయ్య యాదవ్, సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ యాదవ్, బోయిని మల్లేష్ యాదవ్, మేకల పోశం యాదవ్,ఎలుక కొమురయ్య యాదవ్,వివిధ గ్రామ ప్రజలు మంచిర్యాల జిల్లా కుల బాంధవులు ,కుల బాంధవులు పాల్గొన్నారు.

## మొదలైన న్యాయ వాదుల నామినేషన్ పర్వం

ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ :

**జిల్లాలోని అతి పెద్ద న్యాయవాదుల సంఘమైన కరీంనగర్ బార్ అసోసియేషన్ కు ఈనెల 28 న ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల అధికారి కాసుగంటి మాధవరావు తెలిపారు. సోమవారం నుండి బుధవారం వరకు పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ల దాఖలు, ఈనెల 21 న నామినేషన్ల పరిశీలన, 22 న నామినేషన్ల ఉపసంహరణ, 28 న పోలింగ్, అదే రోజు సాయంత్రం ఎన్నికల ఫలితాలను విడుదల చేస్తామని తెలిపారు. బార్ కౌన్సిల్ లెక్క ప్రకారం 1030 మంది ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వేసే అవకాశం ఉందని అన్నారు.**

ప్రజా గొంతుక ఓదెల :

నాగర్ కర్నూలు జిల్లా కోడేరు మండల పరిషత్ అధికారి శ్రావణ్ పై ఎంపీపీ చేసిన దాడికి నిరసనగా తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ నాయకులు ముడికే కిరణ్ ఆధ్వర్యంలో ఓదెల మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది నల్ల రిబ్బన్లు ధరించి సోమవారం విధులకు హాజరయ్యారు.

ఈ సందర్భంగా తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు నిబంధన మేరకు పనిచేస్తారని రాజకీయ నాయకుల అనవసర ఒత్తిడి తో పాటు దురాగతాలకు పాల్పడడం సరికాదని హెచ్చరించారు. కోడేరు మండల పరిషత్ అధికారిపై ఎంపీపీ చెప్పుతో దాడి చేయడం చాలా హేయమైన చర్య అని ఖండించారు. కోడేరులో ఎంపీఓ పై జరిగిన దాడికి నిరసనగా తాము భోజన విరామం సమయంలో నిరసన కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు . ఉద్యోగులు, నాయకులు నిబంధనల మేరకు సమిష్టిగా కృషి చేసినప్పుడే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. నిబంధన మేరకు



పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులపై నాయకులు దురాగతాలకు పాల్పడడం సరైన చర్య కాదని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతి , ఎంపీ ఓ భాస్కర్ , సూపర్డెంట్ శ్రీధర్, తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముత్యాల సందీప్ , జిల్లా ఉపాధ్యక్షుడు భాను ప్రసాద్ మరియు ఇతర పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా శవాసదనం నందు అన్న వితరణ



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల వాస్తవ్యులు మాడుగుల వాసు బాబు మరియు వారి కుటుంబ సభ్యులు మధిర లోని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు. మాడుగుల వాసు బాబు మీకు మీ కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు సిరిసంపదలు ఇవ్వాలని మానసిక దివ్యాంగ పిల్లల దేవుని ప్రార్థిస్తున్నాము.

మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు. మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



**ఆదివారం సాయంత్రం తన స్నేహితులతో చేపల వేటకు వచ్చిన మెగావత్ శంకర్ 24 గంటలు గడిచిపోయిన పట్టించుకోని అధికారులు**

ప్రజాగొంతుక//ప్రతినిధి// మహేశ్వరం//మార్చి18 (లిచిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల నాగారం గ్రామంలోని ఊరకుంట చెరువులో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృత్యువాత చెందడం జరిగింది ఆదివారం సాయంత్రం తన స్నేహితులతో చేపల వేటకు వచ్చిన మెగావత్ శంకర్ 39 సంవత్సరాలు తండ్రి బాల్య నాయక్ నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ తండా గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగింది తన స్నేహితులు మాత్రం అతని వదిలిపెట్టి వెళ్లడం జరిగింది అని కుటుంబ సభ్యులు చెప్పడం జరుగుతుంది కాబట్టి అధికారులు తక్షణమే వాళ్లపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ప్రజానీకం అందరు కూడా సోమవారం ఉదయం 6 గంటల నుండి రాత్రి చీకటి అయ్యేంతవరకు కూడా పెద్దపులి నాగారం గ్రామంలో ఊరకుంట చెరువు దగ్గర డెడ్ బాడీ కోసం ఎదురుచూస్తూ ఉన్నారు తనను వదిలిపెట్టి వెళ్లినటువంటి స్నేహితుల పైన తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ సిబ్బందికి తెలియజేయడం జరిగింది ఈరోజు ఉదయం నుండి గాలింపు చర్యలు కొనసాగిస్తూనే ఉన్నారు.

## గోశాలకు గ్రాసం వితరణ



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్


సుల్తానాబాద్ శ్రీ పెరిగిద్ద ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర గల శ్రీధర్మశాస్త్ర గోశాల లోని గోమాతలకు సుల్తానాబాద్ వాస్తవ్యులు శ్రీరామ ఆయిల్ స్టోర్ యజమాని పల్ల స్వర్ణలత రమేష్ గార్ల కుమార్తె అమూల్య పుట్టినరోజు సందర్భంగా ఒక వెయ్యి పదహారు రూపాయల గ్రాసం అందజేశారు ఈ కార్యక్రమంలో దాత కుమారుడు నితీష్ ,శ్రీధర్మశాస్త్ర గోశాల సభ్యులు పాల్గొన్నారు

## కరీంనగర్ కమిషనరేట్ ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి.

ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ :



శనివారంనాడు అధికారికంగా లోకసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించబడిన విషయం విదితమే. కావున ఎన్నికల విధుల్లో పోలీసులు నిమగ్నమై ఉంటారని , కావున బాధితుల నుండి ఫిర్యాదుల స్వీకరణ కరీంనగర్ కమిషనరేట్ కంప్లైంట్ సెల్ నందు ప్రతి సోమవారంనాడు మాత్రమే స్వీకరించబడును. ఇట్టి విషయాన్నీ ప్రజలు గమనించాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుండి ఈ నియమం అమలవుతుంది. ఇకముందు కమీషనరేట్ కంప్లైంట్స్ సెల్ నందు ఫిర్యాదు చేయదలచిన బాధితులు నుండి ప్రతి సోమవారం నాడు మాత్రమే వారి ఫిర్యాదులు స్వీకరించబడునని, కావున ప్రజలు సహకరించాలని పోలీస్ కమీషనర్ కోరారు.



## ఎస్సీ సెల్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా బండి మధుసూదన్ రావు

ప్రజాగొంతుక //ప్రతినిధి// మహేశ్వరం// మార్చ్ 18 (చిక్కిరి శ్రీకాంత్)

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ నిరంతరం శ్రామికుడు రేవంత్ అన్న అత్యంత సానితులు ప్రజా నాయకులు కల్మషం లేని ప్రజా బంధువు మా అందరి ప్రియమైన గౌరవ పెద్దలు తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు, నాకు అత్యంత సుపరిచితులు నాగరి ప్రితం అన్న ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా ఈ రోజు ఉదయం నివాస వసతి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో పాల్గొన్న, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, ఆర్కే పురం, అధ్యక్షులు పున్న గణేశ్ నేత,సీనియర్ నాయకులు తలాటి.రమేష్ నేత,బొడ్డు పల్లి మహేందర్,శ్రీకాంత్ రెడ్డి,సైదులు,గోపాల్ రావు,నాగేశ్వరరావు,విజయ్ చంద్ర, నియోజకవర్గం అధ్యక్షులు నందిగామ,నర్సింహ, చేపంగి.జంగయ్య, ఆవుల.ఆవుల.మాణిక్యం,నందిగామ,కృష్ణ తదితరులు మీ...చేపంగి.చేపంగి.ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం, కాంటెస్ట్ డ్ ఎంపీటీసీ కోళ్లపడకల్

# చేవెళ్ల గడ్డపై మూడో సారి హ్యాట్రిక్ గా బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక// ప్రతినిధి// మహేశ్వరం//మార్చ్18 (చిక్కిరి శ్రీకాంత్)



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు ప్రకటించారు.

మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శ్రీనగర్ కాలనీలోని నివాసంలో సోమవారం రంగారెడ్డి,వికారాబాద్ జిల్లాల ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

సబితా ఇంద్రారెడ్డి నివాసంలో ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తో కలిసి జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేలు అరికెపుడి గాంధీ ,ప్రకాష్ గౌడ్ ,కాలే యాదయ్య ,ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి , యెగ్గె మల్లేశం,దయనంద్ గుప్తా ,మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్ ,మహేశ్వర్ రెడ్డి ,డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి , యువ నేత కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారంతా ముక్తకంఠంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని,కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. త్వరలో పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తామన్నారు.పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

# ఖమ్మం కాంగ్రెస్ కి ఆయనే ఆశా కిరణం

: తుమ్మల తనయుడు యుగంధర్ సైతం పొలిటికల్ ఎంట్రీ
: ఎంపీ టికెట్ రేసులో తుమ్మల యుగంధర్
రాజకీయ చతురత చానుక్యుడి లా ముద్ర
: కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్తేజం
కాంగ్రెస్ యువ నాయకులు మంగీలాల్ చవాన్

ప్రజా గొంతుక :రంగా రెడ్డి జిల్లా బ్యూరో



ఓర్పు, సహనం, పట్టుదల, ఆయన నైజం డబ్బుకు విలువ ఇవ్వని నాయకత్వానికి బలం ఇచ్చే నీతివంతమైన పాలన అభివృద్ధి ధ్యేయంగా నడిపించే జగన్నాథ రథచక్రం సారధి,

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యువనేత డాక్టర్ తుమ్మల యుగంధర్ కి పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని యువత కోరుకుంటున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యువతను ముందుండి నడిపించిన నాయకుడు తుమ్మల యుగంధర్, కాంగ్రెస్కు యువ రక్తం కావాలని యువత యుగంధర్ ని కోరుకుంటుందని యువత రాజకీయంలోకి రావాలంటే యుగంధర్ కాంగ్రెస్ పార్టీపై అభిమానంతో,రాజకీయాల మీద ఆసక్తితోనే పేదలకు సేవ చేయాలనే మంచి మనసుతో ఈసారి

రాజకీయ చతురత చానుక్యుడి లా ముద్ర వేసుకొని సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన తుమ్మల నాగేశ్వరరావు తన వారసుల్ని ప్రత్యక్ష రాజకీయాల్లోకి దించేందుకు రంగం సిద్ధం అవుతోంది.

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సరైన వేదికని చర్చ ద్వితీయ శ్రేణి నాయకుల మధ్య జరుగుతున్నది. ఈ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని చెబుతున్నారు.

రానున్న కాలంలో యువ నాయకత్వం వైపు జిల్లా ప్రజలు మొగ్గు చూపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ తరుణంలో జిల్లా ప్రజల నోట్లో నాలుకలా ఉన్న తుమ్మల తనయుడు యుగేందర్ సరైనోడు గా ద్వితీయ శ్రేణి నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది నలుగురు ముఖ్యమంత్రిల దగ్గర వివిధ శాఖలలో 17 ఏళ్లుగా మంత్రిగా పనిచేసిన అనుభవం కలిగిన తుమ్మల నాగేశ్వరరావు తనయుడికి కాంగ్రెస్ అధిష్టానం ఎంపీ టికెట్ ఇచ్చి ఆశీర్వదించాలని ఖమ్మం జిల్లా ప్రజలు యువత ఆశతో ఎదురుచూస్తున్నారు.

ఇప్పటివరకు ఆయన తండ్రి గెలుపు కోసం వెనుకుండి క్రియాశీల పాత్ర పోషించిన తుమ్మల యుగేందర్ ఇప్పుడు ప్రత్యేక రాజకీయంలోకి రావాలని ఉమ్మడి జిల్లా యావత్ ప్రజలు మరియు యువత కోరుకుంటున్నారని చర్చ నడుస్తోంది.

నీతి నిజాయితీ అంటే మనం రాజకీయాల్లో ఎప్పుడూ ప్రజలమేనని ఆయన తండ్రి నమ్మిన సిద్ధాంతంతో తుమ్మల యుగేందర్ ఉన్నారని, రాజకీయంలోకి రావాలి అంటే యుగేందర్ కి టికెట్ ఇవ్వాలని ,రాజకీయాలలో పెద్దపీట వేయాలని, ఎన్ని కష్టాలు వచ్చినా తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ విధేయుడిగా కట్టుబడి పని చేసి ప్రజల మన్ననలు పొందుతూ కాంగ్రెస్ కు మరో సింహం, ఖమ్మం కాంగ్రెస్ కి ఆయనే ఆశా కిరణం అయ్యారు.

అపర చాణక్యతను ప్రదర్శిస్తూ రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తూ భవిష్యత్తు రాజకీయాలపై విజయం ఉన్న నేతగా ప్రజల్లో వెళ్తున్న వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు తనయుడుగా యుగేందర్ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేకత చాటుతూ ముందుకు వెళ్తున్నారు.

తుమ్మల నాగేశ్వరరావు అభివృద్ధి కోసం కష్టకాలంలో విధేయతతో పనిచేసిన అనుభవం కాంగ్రెస్ పార్టీ విజయ తీరాల వరకు పరుగులు పెడుతోంది.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి మంచి పట్టు ఉంది, ఈ జిల్లా నుంచి ఎవరు పోటీ చేసిన గెలిచిన అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. లోక్సభ ఎన్నికలు వస్తున్న తరుణంలో ఈసారి కాంగ్రెస్లో ఖమ్మం ఎంపీ టికెట్ తుమ్మల యుగేందర్ కే ఇవ్వాలి అంటూ సోషల్ మీడియాలో, వివిధ పత్రికలలో,ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.

సీనియర్ నేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ సైతం పొలిటికల్ ఎంట్రీ ఇవ్వడానికి ఉత్సాహంతో ఉన్నారు. ఖమ్మం ఎంపీగా పోటీ చేయడం ద్వారా రాజకీయ అరంగేట్రం ఆలోచనలో ఉన్నట్లు తుమ్మల అనుచరులు ప్రచారం జరుగుతోంది. గతంలో సత్తుపల్లి, ఖమ్మం, పాలేరు స్థానాల్లో తుమ్మల పోటీ చేసినప్పుడల్లా యుగంధర్ పార్టీ నేతలు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లోను నేతలు కేడర్ను సమన్వయం చేసే బాధ్యతలని ఆయన దగ్గరుండి చూశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో సైతం ఖమ్మం నియోజకవర్గం లో తుమ్మలకు భారీ మెజార్టీ రావడంతో యుగేందర్ కీలకంగానే వ్యవహరించారు. దీంతో యుగేందర్ విజయం నల్లేరుపై నడకే అని కార్యకర్తలు, ఖమ్మం జిల్లా ప్రజలు, యువత అంటున్నారు.

ఖమ్మం స్థానం నుంచి పోటీ చేస్తే తుమ్మల యుగేందర్ విజయం తథ్యమని ఆయన అనుచరుల ద్వారా సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంట్ టికెట్ యుగేందర్ కి కేటాయించాలని ప్రజలకు యువకులకు మరింత సేవ చేసే భాగ్యం కల్పించాలని ఖమ్మం జిల్లా యువత కోరుతున్నారు. యుగేందర్ అన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల యొక్క సమస్యలు ఎప్పటికప్పుడు చోహాన్ మరియు పోలూరి రమేష్ సూర్య కుమార్ ల ద్వారా తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూనే ఉన్నారు. దళిత గిరిజన వాడలో కలియ తిరుగుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అందరికీ అందుబాటులో ఉంటున్నారని దళిత గిరిజన యువతీ యువకులకు మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మేలు జరగాలంటే యువనేత ఆపద్బాంధవుడు అయిన తుమ్మల యుగేందర్ అన్నకి జిల్లా పార్లమెంట్ టికెట్ కేటాయించాలని జిల్లా ప్రజానీకం, యువత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఖమ్మం సీటుని అత్యధిక మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీకి గిఫ్టుగా ఇస్తామని ఖమ్మం జిల్లా యువత ,ప్రజానీకం ముక్తకంఠంతో చెబుతున్నారు.

# ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్
- సజావుగా ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి :



లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి లోక్ సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు.

ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చని, సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు 24 గంటల పాటు నమోదు చేయవచ్చని తెలిపారు.రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, సువిధా యాప్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని , రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలు లేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించవద్దని ఎన్నికల అధికారి తెలిపారు.

ఎన్నికల ప్రచారం పాఠశాలలో నిర్వహించవద్దని, ఎక్కడ చిన్న పిల్లలను ఉపయోగించడానికి వీలు లేదని, ప్రచారంలో భాగంగా వ్యక్తిగత విమర్శలు, దాడులు చేయరాదని, గతంలో పెద్దపల్లిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించామని, ప్రస్తుతం అదే స్ఫూర్తితో రాబోయే లోక్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించేందుకు జిల్లాలో 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని, సి-విజల్ యాప్ లో నమోదైన ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు, బెదిరింపులకు గురి చేయడం, తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితా లో నమోదు చేయాలని, ఓటర్ జాబితాలో తమ పేరును ప్రతి ఒక్కరు చెక్ చేసుకోవాలని, ఓటరు జాబితా లో పేరు లేని పక్షంలో దరఖాస్తు చేసుకోవాలని, నూతన ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంపీ టికెట్ ఆశిస్తున్న :చింత ప్రవీణ్ కుమార్(ఎన్నారై)



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

ఈరోజు వరంగల్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో (ఎన్నారై ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అమెరికా) చింత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నేను గతంలో తెలంగాణ ఉద్యమ సమయం నుండి ఇప్పటి వరకు ఎన్నారై యూఎస్ఏ లో చురుగ్గా పాల్గొనడం జరిగింది.ఇప్పుడు తెలంగాణలో జరుగుతున్న పార్లమెంట్ ఎలక్షన్ లో పాల్గొని విద్యా వైద్య ఉపాధి కోసం వరంగల్ జిల్లా అభివృద్ధికి నా వంతు సహాయం చేస్తూ ప్రజలకు సేవ చేయడానికి ఒక ప్రయత్నంలో భాగంగా ఇప్పుడు వచ్చిన పార్లమెంట్ ఎన్నికలలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధపడి కేంద్ర నాయకులు మరియు రాష్ట్ర నాయకుల ద్వారా మన్నెలు పొంది ఇప్పుడు నేను వరంగల్ జిల్లా పార్లమెంట్ స్థానాన్ని పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాను.యువకుడు విద్యావేత్త అయిన నన్ను వరంగల్ ప్రజలు నన్ను ఆదరించాలని ఆ యొక్క విన్నపం ఈ సమావేశం ద్వారా నేను మన ప్రియతమ ముఖ్యమంత్రి మరియు మంత్రులను మరియు జిల్లా నాయకులను విద్యావేత్త అయిన నన్ను ఆదరించి నాకు వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించగలరని నా యొక్క విన్నపం.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవార్ను మాజీ ఎంపిటిసి చింత ప్రకాష్, జిల్లా మైనార్టీ ఆర్గనైజర్ ఎండి బాబా, కిల వరంగల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింత రాజు, అల్లి తిమ్మాపూర్ గ్రామ అధ్యక్షుడు దశరథం, సీనియర్ నాయకులు శివకుమార్ ,కొమ్ము అబ్బాయా, నవీన్ ,రవికుమార్ ,గౌడ సంఘం అధ్యక్షులు మాచర్ల రవి తదితరులు పాల్గొన్నారు

## ఉచిత దంత వైద్య

### శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండిపోస్టర్ ఆవిష్కరణ



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్,

ఈనెల 20వ తేదీ బుధవారం రోజు జరిగే ఉచిత దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో తెలంగాణ డెంటల్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య నిపుణులతో ఉచిత దంత వైద్య శిబిరం, జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మానవునికి సోకే అన్ని రోగాలకు కారణం దంతాలు కాబట్టి దంతాలను రక్షించుకుంటే అన్ని అవయవాలు రక్షించుకోవచ్చు అని 20వ తేదీ బుధవారం రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు జరిగే ఈ ఉచిత దంత వైద్య శిబిరాన్ని ప్రజలు, తల్లిదండ్రులు,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఉచిత దంత వైద్య శిబిరా పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ డెంటల్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మణిదీప్ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ,ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్టు అనుముల మండలంలో పోషణ పక్వాడ ప్రోగ్రాం



ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్/ నాగార్జున సాగర్ నియోజక వర్గం/ అనుముల

నల్లగొండ జిల్లా అనుముల మండలం అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ లో భాగంగా అనుముల , హాలియా,సెక్టార్ పరిధిలో పేరూరు, పంగవానికుంట, పంగవానికుంట తండా, గ్రామాలలో ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి నెలలో పోషణ పక్వాడ ప్రోగ్రాం చేయడం జరుగుతుంది ఇందులో భాగంగా పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారి యొక్క పోషణ స్థాయిని మెరుగుపరచుటకు తల్లులకు కౌన్సిలింగ్ ఇవ్వడం ,అలాగే గర్భిణీ బాలింతలు మరియు పిల్లలకు రోజువారి సమతుల ఆహారము తీసుకోవాలనీ అన్ని రకాల చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు,ఆకుకూరలు కూరగాయలు పండ్లు,పిండి పదార్థాలు,మాంసకృతులు , క్రోవ్వు పదార్థాలు,ఎక్కువగా తీసుకోవాలని అలా తీసుకున్నప్పుడే పోషణస్థితి మెరుగ్గా ఉంటుందని,ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా ఉంటారని,ప్రతి రోజూ సమతుల ఆహారం తీసుకోవడం వలన,పిల్లలు వాళ్ళ వయసుకు తగిన ఎత్తు బరువు పెరుగుతారని గర్భవతులలో పోషణలోపాన్ని నివారించుట వలన ఆరోగ్యవంతమైన బిడ్డ పుడతారని ఆరోనెల లోపు పిల్లలకు తల్లిపాల ద్వారా సరిపడ పోషకాలు అందుతాయని ఆరో నెల నిండిన పిల్లలకు కూడా బాలా మృతం,మొదలు పెట్టాలని, అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించు పూర్వ ప్రాథమిక విద్యకు 3నుండి6 సంవత్సరాలలోపు పిల్లల్ని పంపించాలని పోషక ఆహారంతో పాటు ఆటపాటలతో విద్యను నేర్పించడం జరుగుతుందని చెప్పడం జరిగింది తదుపరి గర్భవతికి సీమంతం చేయడం జరిగింది, ర్యాలీ ప్రతిజ్ఞ చేసి, హ్యాండ్ వాష్ గురించి చెప్పడం జరిగింది, కార్యక్రమంలో,స్కూల్ హెచ్ ఎం వెంకటరెడ్డి,టీచర్స్ అలివేలు,పంచాయతీ సెక్రెటరీ సైదయ్య,అంగన్వాడిటీచర్స్, వనజా కుమారి,సోనీ,సునీత, మంగమ్మ ,నాగజ్యోతి, గోవిందమ్మ ,ఆశ, వెంకటమ్మ,మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు అండగా ఉన్న బిజెపికే మహమ్మదుతూ



కూరపాటి సునీల్ మాదిగ..

బోనకల్ మండల కేంద్రంలో మంద అశోక్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి ముఖ్య నాయకులు సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద అశోక్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మన లక్ష్యం ఏ బి సి డి వర్గీకరణ ఆ లక్ష్యం కోసం ఎన్ని అడ్డంకులు అయినా అధిగమించాలని ఎన్ని ఆటుపోట్లున్న ఎదుర్కోవాలని ఏబిసిడి చివరి దశలో ఉన్నది కనుక ప్రతి మాదిగ బిడ్డ కృష్ణ మాదిగ తీసుకుని ఆలోచన విధానానికి అనుగుణంగా నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు తాటికొండ వెంకటరత్న మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంత్ర మాదిగ, ఎంఎస్పీ జిల్లా నాయకులు తోటపల్లి చిన్న సైదులు, ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు కంచర్ల ప్రభాకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గార్లపాటి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పీ గౌరవాధ్యక్షులు తోటపల్లి సాల్మన్ రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మరికంటి గంగాధర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పవిత్రను ఆశీర్వదించిన ప్రజా గొంతుక రిపోర్టర్



ప్రత్యేక పూజలు అనంతరం పవిత్ర కు హాల్ టికెట్ అందజేసిన శ్రీకాంత్

ప్రజాగొంతుక// ప్రతినిధి మహేశ్వరం //మార్చి 18 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పెద్ద గోల్కొండ శ్రీ జ్ఞాన సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్ లో పదో తరగతి చదువుతున్నటువంటి పవిత్రను ఆశీర్వదించి హాల్ టికెట్ అందజేయడం జరిగింది చిక్కిరి శ్రీకాంత్

## సమ్మె నోటిస్ పై యూనియన్ రాష్ట్ర ప్రతినిధులతో చర్చలు



3నెలల జీతాలకై ఏఐటీయూసీ ఇచ్చిన సమ్మె నోటీస్ పై యూనియన్ రాష్ట్ర ప్రతినిధులతో చర్చలు జరిపిన ఎన్.హెచ్.ఎం. డైరెక్టర్ 20వ తేదీ వరకు జీతాలు చెల్లిస్తామని ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ కర్ణన్ హామీ

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా /ప్రతినిధి:

జీతాలు చెల్లిస్తే సంతోషం లేకపోతే సమ్మె యదావిధిగా కొనసాగుతుంది ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ వెల్లడి.

నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న దాదాపు 17వేల మంది ఉద్యోగులకు మూడు నెలలగా చెల్లించకుండా ఉన్న పెండింగ్ జీతాన్ని వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో 22 మార్చ్ 2024 నిరవధిక సమ్మెను చేస్తామని ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ,రెండవ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తోట రామాంజనేయులు, రెండవ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బడేటి వనజ, సెకండ్ ఏ.ఎన్.ఎం.లు ప్రధాన కార్యదర్శి బి.శ్యామల, కోశాధికారి జే. పద్మ , ఎన్ హెచ్ ఎం. ఆల్ క్యాడర్స్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్స్ బాలసుబ్రమణ్యం, సిద్దిపేట రాజేశ్వరి రెడ్డి, డిప్యూటీ సెక్రటరీ దేవనబోయిన బాపు యాదవ్,రాష్ట్ర కార్యదర్శులు జ్యోతి, పీ.పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## సినిమా మంచి విజయం సొంతం

ప్రజాగొంతుక న్యూస్ హుజురాబాద్ /జమ్మికుంట



ఈ శుక్రవారం విడుదల అయిన షరతులు వర్తిస్తాయి సినిమా మంచి విజయం సొంతం చేసుకొని, విజయవంతంగా ప్రదర్శిస్తున్న సందర్భంగా ఆ చిత్ర దర్శకుని పదవ తరుగతి మిత్రులు హైదరాబాద్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మిత్రుల్లో ఒకరైనా జక్కె శ్రీనివాస్ మాట్లాడుతూ, మా తో పాటు చదివి ఒక్క మంచి దర్శకుడిగా మంచి సినిమా తీసిన మిత్రుడు ఇంత మంచి విజయం అందుకోవడం తమాకు సంతోషంగా ఉంది. అక్షర కుమార్ మా స్నేహితుడు అయినందుకు చాలా గర్వపడుతున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో సందీప్ రఘు సుభాష్ రాజు వంశీ రమేష్ శ్రీధర్ మిత్రులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పాత్రికేయులతో ప్రెస్ మీట్ నిర్వహించిన...

– జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం లోక్ సభ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమవంతు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కోరారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లతో కలిసి జిల్లాలో లోక్ సభ సాధారణ ఎన్నికల నిర్వహణపై ప్రెస్ మీట్ నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ లోక్ సభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు.

పెద్దపల్లి జిల్లాలో ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం 7 లక్షల 15 వేల 735 మంది ఓటర్లు, 628 మంది సర్వీస్ ఓటర్లు, 53 మంది ఎన్.ఆర్.ఐ ఓటర్లు ఉన్నారని, మన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 1850 పోలింగ్ కేంద్రాలలో మొత్తం 15 లక్షల 92 వేల 996 మంది ఓటర్లు 1395 మంది సర్వీస్ ఓటర్లు, 102 మంది ఎన్.ఆర్.ఐ ఓటర్లు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు.

జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర 840 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర 2291 బ్యాలెట్, 1243 కంట్రోల్ యూనిట్లు, 1264 వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమీషన్ లోక్ సభ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందని అన్నారు.

కులం, మతం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు.రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 20 సర్వేలెన్స్ బృందాలను, 21 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, 14 వీడియో సర్వేలెన్సు బృందాలను, 8 వీడియో వ్యూయింగ్ బృందాలు, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదులు




స్వీకరించేందుకు 24 గంటల పాటు కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన వెంటనే గడువు లోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటారని అన్నారు.

రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు,హోర్డింగులు,ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50వేలకు మించి నగదుతో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు ఈ సమావేశంలో పాత్రికేయులు, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా 10వ తరగతి పరీక్షల నిర్వహణ....

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

– 10వ తరగతి తెలుగు పరీక్షకు 7,716 మంది హాజరు

ప్రజా గొంతుక పెద్దపల్లి :

జిల్లాలో పకడ్బందీగా 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం రంగంపల్లిలోని సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

పెద్దపల్లి జిల్లాలో గత కొన్ని నెలలుగా పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని వంద శాతం ఉత్తీర్ణత సాధన దిశగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేశామని, ప్రస్తుతం విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాలలో ఎట్టి పరిస్థితులలో ఎవరు కూడా సెల్ ఫోన్ తీసుకుని వెళ్లకుండా పకడ్బందీగా చెక్ చేస్తున్నామని, పరీక్ష కేంద్రాలకు ఎవరికి సెల్ఫోన్ అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలకు సకాలంలో విద్యార్థులు చేరుకునేందుకు అవసరమైన రవాణా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ అన్నారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యా శాఖ అధికారి ఈరోజు 5 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలో మొదటి రోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి పేర్కొన్నారు.



జిల్లాలో 45 పరీక్షా కేంద్రాలలో సోమవారం నిర్వహించిన పదవ తరగతి తెలుగు పరీక్షలో 7,725 విద్యార్థులకు గాను 7716 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.9 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 17 పరీక్షా కేంద్రాలు, డి.ఈ.ఓ. 5 పరీక్షా కేంద్రాలను సందర్శించారనీ, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు.ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## భువనగిరి పార్లమెంట్ ఎంపి స్థానాన్ని కొమ్మూరి ప్రతాప రెడ్డి కే కేటాయించాలి

– కాంగ్రెస్ పార్టీ జనగామ మండల ఉపాధ్యక్షుడు సంకటి యాదగిరి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,డీసిసి అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి కే భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని కేటాయించాలని అధిష్టానాన్ని కోరుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ జనగామ మండల ఉపాధ్యక్షుడు సంకటి యాదగిరి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజక వర్గంలో గతంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హయాంలో తన స్వంత ఖర్చుతో రిజర్వాయర్ ఏర్పాటు కోసం ప్లానింగ్ చేయించారని,నర్మెట్ట విద్యార్థుల కోసం పాఠశాల భవనాన్ని నిర్మించడం కోసం స్థలాన్ని దానం చేసిన గొప్ప వ్యక్తి కొమ్మూరి అని,స్థానికుడు అయిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి ఎంపీ టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని కోరుతున్నట్లు తెలిపారు.జనగామ జిల్లా నుండి ఒక్కసారి కూడా అవకాశాన్ని ఇవ్వలేదని ఈ సారి జనగామ వ్యక్తికి అవకాశం ఇవ్వాలని,స్థానికుడికే స్థానిక సమస్యలపై అవగాహన ఉంటుందని,తద్వార ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని అన్నారు.కొమ్మూరి ప్రతాపరెడ్డి కి ఎంపీ టికెట్ ఇస్తే కార్యకర్తలు అందరం కలిసికట్టుగా పనిచేసి భారీ మెజార్టీ తో గెలిపించుకుంటామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలను ప్రజల్లోకి ముందుకు తీసుకెళ్ళేందుకు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని,ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా అధికారులను కార్యకర్తలను సమన్వయం చేస్తూ ప్రజలకు వివరిస్తున్నారన్నారు.గెలిచినా ఓడిన నిత్యం ప్రజల మధ్య ఉండే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని ఎంపీగా గెలిపించుకొని మన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి



చేసుకుంటామని తెలిపారు.

## ఇంటర్, డిగ్రీ కోర్సులలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం...

– సమన్వయ అధికారి గౌతం కుమార్ రెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి :

మహాత్మా జ్యోతి బా పూలే తెలంగాణ బిసి సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు నిర్వహించే ఆర్.జే.సి.- సెట్, బి.సి., ఎస్సీ, గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్ష ఆర్.డి.సి.- సెట్ కు ఏప్రిల్ 12 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ బీసీ గురుకుల విద్యా సంస్థల ఉమ్మడి కరీం నగర్ ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం.గౌతం కుమార్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్మీడియట్ కోర్సులలో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కొరకు నిర్వహించే ఆర్.జే.సి సెట్-2024 కొరకు అర్హులైన 10 వ తరగతి ( ప్రస్తుతం పరీక్షలు రాస్తున్న) విద్యార్థుల నుండి , అదే విధంగా డిగ్రీ కళాశాలలో ప్రవేశం కొరకు నిర్వహించే ఉమ్మడి ఆర్.డి.సి సెట్ కొరకు అర్హులైన ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు రాసిన (2023-24 రెగ్యులర్ ) విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 బాలుర గురుకుల జూనియర్ కళాశాలలు, 13 బాలికల జూనియర్ కళాశాలలు ఉన్నాయని, వీటిలో ఎంపీసీ, బైపిసి , సిఇసి, ఎంఇసి, హెచ్ఇసి లతో పాటు వృత్తి విద్యా కోర్సులు కూడా ఉన్నాయని తెలిపారు.

డీగ్రి కోర్సులు , ఇతర వివరాలకు, దరఖాస్తు చేయడానికి %షషష.ఎయజ్ఞ్ఎషతీవఅర్.వశ్రీఖఅస్త్రుఅఖు.స్త్రశీజ.అఅ% వెబ్ సైట్ ను సందర్శించాలని, ఆసక్తి అర్హత గల విద్యార్థులు రెండు వందల రూపాయలు దరఖాస్తు రుసుము చెల్లించి ఏప్రిల్ 12 లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 28న నిర్వహించ బడుతుందని ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం.గౌతం కుమార్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ల ను సన్మానించిన మంథని ఎంపీపీ



ప్రజా గొంతుక న్యూస్/మంథని/మార్చ్ 18

మంథని మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన పెంద్రు రమా సురేష్ రెడ్డి ని వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య ను మంథని ఎంపీపీ కొండ శంకర్ సోమవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి వర్గానికి బీసీ వర్గానికి తగిన న్యాయం జరిగిందని ధర్మం నెగ్గిందనడానికి ఇదే నిదర్శనం అన్నారు. చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు కౌన్సిలర్లకు స్థానిక నాయకులకు ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణకు అండగా ఉన్న బిజెపికే మా మద్దతు



ప్రజా గొంతుక న్యూస్/బోనకల్ ప్రతినిధి మంద అశోక్
కూరపాటి సునీల్ మాదిగ..

బోనకల్ మండల కేంద్రంలో మంద అశోక్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి ముఖ్య నాయకులు సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద అశోక్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మన లక్ష్యం ఏ బి సి డి వర్గీకరణ ఆ లక్ష్యం కోసం ఎన్ని అడ్డంకులు అయినా అధిగమించాలని ఎన్ని ఆటుపోట్లున్న ఎదుర్కోవాలని ఏబిసిడి చివరి దశలో ఉన్నది కనుక ప్రతి మాదిగ బిడ్డ కృష్ణ మాదిగ తీసుకున్న ఆలోచన విధానానికి అనుగుణంగా నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు తాటికొండ వెంకటరత్న మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంత్ర మాదిగ, ఎంఎస్పీ జిల్లా నాయకులు తోటపల్లి చిన్న సైదులు, ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు కంచర్ల ప్రభాకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గార్లపాటి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పీ గౌరవాధ్యక్షులు తోటపల్లి సాల్మన్ రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మరికంటి గంగాధర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## డిండి ఎస్ఐ రాజును మర్యాదపూర్వకంగా కలిసిన అంబేద్కర్ సంఘం సభ్యులు



ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి:

డిండి మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రాజును బొగ్గులదోన గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఎస్సై రాజును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఏకుల హరీష్,గోరెటి వెంకటేష్, భూతం చంద్రశేఖర్,బత్తుల నగేష్,ఏకుల గణేష్,గాలి వెంకటేష్, అవుట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం:: ములుగు సిడిపీవో స్వాతి



ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మార్చి 18 : కాలానికి అనుగుణంగా రోజు రోజుకు ఆహారపు అలవాట్లలో మార్పులు వస్తున్నాయి. పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఐ.సి.డి

ఎస్. సిడిపీవో కే. స్వాతి అన్నారు. ములుగులోని ఎస్టీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ లక్ష్మీకాంతమ్మ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన పక్షోత్సవ కార్యక్రమానికి సిడిపీవో స్వాతి హాజరై మాట్లాడారు. అంగన్వాడి సెంటర్ లో పిల్లలకు ఆట పాట ల ద్వారా విద్య అందిస్తామని, వారికి స్కూల్ కి వెళ్ళడానికి, భయం లేకుండా చదవడం రాయడం, జ్ఞాపక శక్తి తో పాటు మెదడు అభివృద్ధి చెందుతుందన్నారు. బొమ్మలు చేయించడం, మాట్లాడించడం వంటివి చేపిస్తూ అంగన్వాడి కేంద్రాల్లో వచ్చే చిరుధాన్యాలు, గుడ్లు, ఆకుకూరలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడంతో మంచి పోషకాలు అందు తాయని తెలిపారు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు రక్తహీనత తగ్గించే విధంగా వచ్చిన పౌష్టికా హారాన్ని క్రమ పద్ధతిలో అందించే విధంగా చూడాలని ఆమే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు భాగ్యలక్ష్మి, సరస్వతి, అంగన్వాడి టీచర్లు ఎనగందుల.సుగుణ, ఎస్.వీరలక్ష్మి, సఖి కేంద్రం సిబ్బంది స్థానిక మహిళలు గర్భిణీ స్త్రీలు,బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# మంథని మున్సిపల్ చైర్మన్ గా పెంద్రు రమాదేవి

ప్రజా గొంతుక న్యూస్/మంథని/మార్చ్ 18

ఎంతో ఉత్కంఠ మధ్య దాదాపు రెండు నెలలు కొనసాగిన మంథని మున్సిపల్ చైర్ పర్సన్ అవిశ్వాస రాజకీయాలకు నూతన పాలకమండలి ఎన్నికకు నేడు తెరపడింది. మంథని మున్సిపాలిటీ హస్త గతమైంది. మంథని మున్సిపల్ చైర్ పర్సన్ గా రెండు వైస్ చైర్మన్ గా శ్రీపతి బానయ్య లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. మంథని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి చే నియమించబడిన అధికృత అధికారి వి. హనుమాన్ నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. గత నెల 16న టిఆర్ఎస్ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ల పై అవిశ్వాస తీర్మానం పెట్టి తొలగించారు. మున్సిపల్ కార్యాలయంలో ఈ ఎన్నికకు సంబంధించి మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున్ అన్ని ఏర్పాట్లు ను పూర్తి చేశారు. మంథని మున్సిపల్ లో మొత్తం 13 వార్డు కౌన్సిలర్లు ఉండగా తొమ్మిది మంది కౌన్సిలర్లు మద్దతుతో కాంగ్రెస్ పార్టీకి చెందిన పెంద్రు రమాను కౌన్సిలర్లు చైర్ పర్సన్ గా ఎన్నుకున్నారు. అనంతరం చైర్పర్సన్ ఎన్నికకు గాను 13వ వార్డు కౌన్సిలర్ పెంద్రు రమ పేరును ఒకటో వార్డు కౌన్సిలర్ గుండా విజయలక్ష్మి చైర్ పర్సన్ గా ప్రతిపాదించగా 12వ వార్డు కౌన్సిలర్ వేముల లక్ష్మీ బలపరచగా రెండు రమా మంతెన మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తదుపరి వైస్ చైర్ పర్సన్ ఎన్నికకు గాను పదో వార్డ్ కౌన్సిలర్ శ్రీపతి బాలయ్య ను తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ చొప్పకట్ల హనుమంత రావు వైస్ చైర్ పర్సన్ గా ప్రతిపాదించగా 11వ వార్డు కౌన్సిలర్ వడ్లకొండ రవి బలపరచగా శ్రీపతి బాలయ్య మంథని మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవముగా ఎన్నికయ్యారు ఎన్నికైన చైర్పర్సన్ వైస్ చైర్మన్ శ్రీపతి




బాలయ్య లతో మంథని ఆర్డీవో ఎన్నికల అధికారి వి. హనుమ నాయక్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ఎన్నికలో కౌన్సిలర్ సభ్యులు గుండా విజయలక్ష్మి, కూర లింగయ్య, నక్క నాగేంద్ర, కొట్టే పద్మ, చొప్పకట్ల హనుమంతరావు, వడ్లకొండ రవి, వేములక్ష్మీలు హాజరైనారు. ప్రమాణ స్వీకరణ అనంతరం కాంగ్రెస్ నాయకులు బానసంచ కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయం పరిసరాల్లో మంథని సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై వెంకటకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదానం

ప్రజా గొంతుక గద్వాల టౌన్.........

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఎం. గౌతమి జన్మదిన సందర్భంగా వారి తల్లిదండ్రులు ఎం. విజయలక్ష్మి రవి ప్రకాష్ లు అన్నదానం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమం నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దాదాపు 200 మందికి అన్నదానం చేశారు .ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద ప్రజలు ,వారికి సహాయకులుగా వచ్చేవారికి ఈ అన్నదాన కార్యక్రమం ఎంతోమందికి ఉపయోగపడుతుందని శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం అన్నదాన ట్రస్టు నిర్వాహకులు మరిడి శ్రీకాంత్, బాలాజీ, వెంకటరమణ లు తెలిపారు. వివిధ సందర్భాలను పురస్కరించుకొని అన్నదానం చేయాలనుకున్న దాతలు తమను సంప్రదిస్తే వారికి నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ తరఫున తగు సహకారం అందజేస్తామని వారు తెలియజేశారు. నిర్వాహకులు మరిడి శ్రీకాంత్ మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని ఆకలితో ఉన్న 200 మందికి ఈరోజు ఆకలిని తీర్చిన దాతలు వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లవేళలా అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన



తెలియజేశారు. ఒకరోజు అన్నదానం కోసం ముందుకు వచ్చే దాత 3116 రూపాయలు చెల్లిస్తే ఆ దాత పేరుపై ఒకరోజు అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు

బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వర్కల వెంకటేష్

ప్రజా గొంతుక మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ



విద్యార్థి దశకు పదవ తరగతి కీలక మలుపు అని, విద్యార్థులు కృషి, పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సరంపేట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వర్కల వెంకటేష్ అన్నారు. సోమవారం నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు భయాందోళన, ఒత్తిడికి గురికాకుండా సజావుగా, సక్రమంగా పరీక్షలు రాయాలని సూచించారు. విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికంటే ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

## కారేపల్లిలో ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు



కారేపల్లిమార్చి18(

కారేపల్లి మండలంలో పదోతరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మూడు సెంటర్లలో 590 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు మండలవిద్యాశాఖాధికారి జయరాజ్ తెలిపారు. కారేపల్లి హైస్కూల్, మోడల్ స్కూల్, కోమట్లగూడెం హైస్కూల్ సెంటర్లలో జరిగిన మొదటి రోజు తెలుగు పరీక్షకు అందరు హాజరైనారని ఎంఈవో తెలిపారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రంలోకి క్షుణంగా తనిఖీ చేసి పంపిస్తున్నట్లు తెలిపారు. పరీక్షాకేంద్రంలోకి ఎవరిని సెల్ పోన్ అనుమతించటం లేదన్నారు. నిబంధనలు అతిక్రమించినట్లు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

# వనపర్తి ప్రెస్ క్లబ్ ను అభినందించిన ఎమ్మెల్యే,!!





## జర్నలిస్టులకు న్యాయం చేస్తా!!

ప్రజా గొంతుక దినపత్రిక వనపర్తి జిల్లా.......

వనపర్తి జిల్లా కేంద్రంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులను వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి అభినందించారు, సోమవారం నూతన కమిటీ కార్యవర్గం ఎమ్మెల్యే నివాసంలో కలిసి అనేక డిమాండ్ల పైన ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంబటి స్వామి, ఉపాధ్యక్షులు కే రవిశంకర్ గౌడ్, డి, రవి ప్రసాద్ కాటేపాగ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి పవన్, కోశాధికారి రామకృష్ణారెడ్డి తోపాటు కార్యవర్గంలోని అనేకమంది జర్నలిస్టు మిత్రులు మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాలతో పాటు అక్రిడేషన్ కార్డులో జరిగిన అవకతవకలు అరులైన జర్నలిస్టులకు అందరికీ కూడా ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని ఇళ్లస్థలాలు పొందని జర్నలిస్టులకు కొత్తగా ఇండ్ల స్థలాలు మందిర్ చేయాలని గతంలో ఉన్న అక్రిడేషన్ కమిటీ రద్దు చేయాలని, ప్రధాన డిమాండ్ గా పేర్కొన్నారు, ఈ విషయాలను పరిశీలించిన వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులో న్యాయపరమైన సమస్యలను పరిష్కరిస్తానని గతంలో జరిగిన అక్రమాలను పైన విచారణ చేస్తానని, ఈ సందర్భంగా జర్నలిస్ట్ హామీ ఇచ్చారు, అక్రిడేషన్ కమిటీలో కూడా జరిగిన మోసాల పైన తగు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు, గతంలో పనిచేసిన జర్నలిస్టుల ఆటలు అరికట్టాలని జర్నలిస్టుల కోరిక మేరకు నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యుల డిమాండ్ మేరకు వనపర్తి ఎమ్మెల్యే స్పందించడం అభినందనీయమని వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంబటి స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు కే. రవిశంకర్ గౌడ్, హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు, అతి తొందరలోనే ప్రెస్ క్లబ్ కమిటీతో తాను స్వయంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి సూచనలు సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు, ఎమ్మెల్యే హామీ పట్ల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు సకాలంలో హాజరుకోవడం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఫెయిర్ అండ్ ఫ్రీ పార్లమెంట్ ఎలక్షన్ నిర్వహించాలి :: జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి

**పార్లమెంట్ ఎలక్షన్స్ కోసం ములుగు నియోజకవర్గంలో 36 సెక్టార్ల ఏర్పాటు.**

**ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.**



ములుగు మార్చి18 : పార్లమెంట్ ఎలక్షన్ ఫెయిర్ అండ్ ఫ్రీ ఎలక్షన్ గా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారిని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా తో కలసి ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి, వి ఎస్ టి, సెక్టార్ అధికారులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై మొదటి దశ శిక్షణ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను పాటించాలని అన్నారు. ములుగు నియోజ కవర్గంలో పార్లమెంట్ ఎలక్షన్ కోసం 36 సెక్టార్లను ఏర్పాటు చేశామని ప్రతి సెక్టార్ కు ఒక సెక్టార్ అధికారిని నియమించా మని తెలిపారు.

ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన విధి విధానాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని వాటిని తూచా తప్పకుండా పాటించాలని సూచించారు.

కేంద్ర ఎన్నికల సంఘం పార్ల మెంట్ ఎలక్షన్ కోసం నోటిఫి కేషన్ ఏప్రిల్ 18వ తేదీన విడుదల చేస్తుందని ఏప్రిల్ 18వ తేదీ నుంచి ఏప్రిల్ 20వ తేదీ వరకు నామినేషన్ల స్వీక రణ కొనసాగుతుందని, నామి నేషన్ల పరిశీలన ఏప్రిల్ 26వ తేదీన జరుగుతుందని నామినే షన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 29వ తేదీ వరకు అవకాశం ఉంటుందని మే 13వ తేదీన పోలింగ్ జరుగుతుందని , కౌంటింగ్ జూన్ 4వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన శనివారం నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని , ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరిగితే ఎన్నికల సంఘం నియమ నిబంధన ప్రకారం చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రచారంలో భాగంగా కుల, మత ,వర్ణ, వర్గం, ప్రాంతాలపై విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం అని ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం మరియు బెదిరింపులకు పాల్పడడం తప్పుడు ప్రచారం చేయడం ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం నేరమని అలాంటి ప్రచారాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించడం కోసం జిల్లాలో ఎం సి సి సర్వే లెన్సు బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ప్రజలు స్వయంగా 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు గాని సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. సి విజిల్ యాప్ లో ఫిర్యాదు చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయికి చేరుకొని వచ్చిన ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలకు రాజకీయ నాయకులకు సంబంధించిన వాల్ రైటింగ్ ఫ్లెక్సీలు ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో రైల్వే స్టేషన్ బస్టాండ్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్రాంతాలలో 48 గంటల వ్యవధిలోను అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో తొలగించాలని కలెక్టర్ ఆన్నారు.

అనంతరం రిటర్నింగ్ అధికారిని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ పోలింగ్ సెంటర్లలో దివ్యాంగుల ఓటర్లకు అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రజలు నేరుగా సి విజిల్ మొబైల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని వచ్చిన ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిశీలించి అప్డేట్ చేయాలని అన్నారు. సెక్టర్, నోడల్ అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాలను పరిశీలించా లని సమస్యలు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురా వాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి , సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణ లో పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుంది



**జిల్లా ఎస్పి రక్షిత కె మూర్తి,**

**ప్రజా గొంతుక దినపత్రిక వనపర్తి జిల్లా......**

శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి రక్షిత కె మూర్తి, అన్నారు ఈ రోజు వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ రక్షిత కె మూర్తి, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారంపరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది. ఈ రోజు జిల్లా నలుమూలల నుండి మొత్తం 07 ఫిర్యాది దారులు రావడం జరిగినది.పరస్పర గొడవలు 02భార్యాభర్తల ఫిర్యాదులు 02భూ తగాదా ఫిర్యాదులు 03.

## రాజ్యాంగం మనకు కనిపించిన గొప్ప ఆయుధం ఓటు హక్కు




**వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్........**

**ప్రజా గొంతుక దినపత్రిక వనపర్తి జిల్లా.........**

రాజ్యాంగం మనకు కనిపించిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవర్ సూచించారు. సోమవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో వనపర్తి జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులు . వయోవృద్ధులు ట్రాన్స్ జెండర్ లకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవర్ ప్రసంగిస్తూ ధనిక. పేద. కులం. మతం తేడాలు లేకుండా అందరికీ సమానంగా రాజ్యం ఓటు హక్కును కల్పించిందని మే 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు గ్యాంగులు వయోవృద్ధులు ట్రాన్స్కో జెండర్ లో ఇంకా ఎవరైనా ఓటు హక్కు లేకపోతే అధికారుల దృష్టికి తీసుకు వస్తే ఓటు హక్కు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నిక లో దివ్యాంగులు85 పైబడిన వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం ఇసిఐ కనిపించిందని ప్రతి ఒక్కరు ఫారం 12 దీన్ని సమర్పించాలని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు...

## గృహిణి అదృశ్యం....

**మనోహరాబాద్ 18మార్చ్ (ప్రజా గొంతుక)**



ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లిన ఓ గృహిణి కనిపించకుండా పోయిన సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలో చోటుచేసుకుంది.కూచారం గ్రామానికి చెందిన నందిని వివాహము బిజిలిపూర్ గ్రామానికి చెందిన ఉపేందర్ తో సుమారు మూడు నెలల క్రితం వివాహం జరిగింది.ఆమె ఆరోగ్యం బాగాలేక 20 రోజుల క్రితం తన తల్లిదండ్రుల వద్దకు వచ్చింది.అయితే వారం రోజుల క్రితం ఆమెను తీసుకపోయే విషయంలో భర్త,అత్తమామలు కూచారం గ్రామానికి వచ్చి గొడవపడగా,పెద్దల సమక్షంలో మాట్లాడి తన బిడ్డను పంపుతానని ఆమె తండ్రి వారితో చెప్పారు.ఈనెల 16న తండ్రి పంచాయతీ విషయమై ఉదయం తన సడ్డకుని వద్దకు పోయి మధ్యాహ్నం ఇంటికి వచ్చే సరికి తన కూతురు కనిపించలేదు.భార్యను అడగగా బయటకు వెళ్లినట్లు ఆమె తెలిపింది.ఆమె వద్ద ఉన్న సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ గా ఉండడంతో తెలిసిన వారి వద్ద వాకబు చేసిన ప్రయోజనం లేకపోయింది.చామన ఛాయ రంగుతో 5 అడుగుల ఎత్తును కల్గిన ఆమె బయటకు వెళ్ళినప్పుడు మెరును కలర్ టాప్ నలుపు రంగు ప్యాంటు ధరించినట్లు తండ్రి తెలిపారు.నందిని తండ్రి రాములు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపారు.

## నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని మర్యాదపూర్వకంగ కలిసిన బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రవికుమార్ నాయక్




ప్రజా గొంతుక న్యూస్ /షేక్ షాకిర్ /నల్లగొండ

నల్లగొండ జిల్లా బిజెపి పార్టీ ఆఫీసులో నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ని మర్యాదపూర్వకంగ కలిసిన బిజెపి రాష్ట్ర నాయకులు దాక్టర్ రవికుమార్ నాయక్, బిజెపి రాష్ట్ర నాయకులు మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి,మరియు భువనగిరి ప్రబారి,పోతేపాక సాంబయ్య , మరియు తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని పరిశీలించిన ములుగు జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ.



**ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.**

ములుగు మార్చి18 : పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ అన్నారు.

సోమవారం ములుగు మండలంలోని జాకారం సాంఘిక సంక్షేమ పాఠశాల లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రం ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందు బాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ తో లోనికి ఎవ్వరిని అనుమతించ వద్దని, పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించా లన్నారు. ప్రహారి గోడ సరిగా లేనిచోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు.

## కొమ్మూరి ప్రతాప రెడ్డి కి ఎంపీ టికెట్ కేటాయించాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్**

**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**



వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,డీసిసి అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి కే భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని కేటాయించాలని అధిష్టానాన్ని కోరుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజక వర్గంలో గతంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హయాంలో తన స్వంత ఖర్చుతో రిజర్వాయర్ ఏర్పాటు కోసం ప్లానింగ్ చేయించారని,నర్మెట్ట విద్యార్థుల కోసం పాఠశాల భవనాన్ని నిర్మించడం కోసం స్థలాన్ని దానం చేసిన గొప్ప వ్యక్తి కొమ్మూరి అని,స్థానికుడు అయిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి ఎంపీ టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని కోరుతున్నట్లు తెలిపారు.జనగామ జిల్లా నుండి ఒక్కసారి కూడా అవకాశాన్ని ఇవ్వలేదని ఈ సారి జనగామ వ్యక్తికి అవకాశం ఇవ్వాలని,స్థానికుడికే స్థానిక సమస్యలపై అవగాహన ఉంటుందని,తద్వార ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని అన్నారు.కొమ్మూరి ప్రతాపరెడ్డి కి ఎంపీ టికెట్ ఇస్తే కార్యకర్తలు అందరం కలిసికట్టుగా పనిచేసి భారీ మెజార్టీ తో గెలిపించుకుంటామని అన్నారు..గెలిచినా ఓడిన నిత్యం ప్రజల మధ్య ఉండే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని ఎంపీగా గెలిపించుకొని మన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు.

## ములుగు జిల్లాలో 144 సెక్షన్ ములుగు జిల్లా ఎస్పీ శబరీష్.

**ప్రజా గొంతుక న్యూస్ ములుగు ప్రతినిధి: కె అనిల్ కుమార్.**



ములుగు మార్చి18: ములుగు జిల్లాలో జరుగుతున్న పదో తరగతి పరీక్షలు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద గుంపులుగా కనిపిస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. పరీక్ష కేంద్రాల చుట్టూ జిరాక్స్ షాపులను సైతం మూసివేయాలని కోరారు. కాగా ములుగు జిల్లాలో 3,088 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.

## దిశ దిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ప్రజా గొంతుక మార్చి 18 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్**



ములకలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ నగర్ గ్రామంలో ఖమ్మంపాటి నాగరాజు (పండు) దిశ దిన కార్యక్రమంలో పాల్గొననీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ జడ్పిటిసి బత్తుల అంజి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె తిరుపతి రెడ్డి శనగపాటి రవి గుంపుల రవితేజ గంటా శ్రీనివాస్ చిన్న కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోటేష్ మృతి బాధాకరం:ఎమ్మెల్సీ కోటిరెడ్డి.



**ప్రజా గొంతుక న్యూస్ /షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం**

నల్లగొండ జిల్లా:అనుముల మండలం,చెల్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన వంగూరి కోటేష్ నిన్న సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఈరోజు వారి నివాసంలో పార్థివ దేహానికి పూలమాలలు వేసి,నివాళులర్పించిననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందిన కోటేష్ మృతి బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్సీ తో పాటు.ఎంపీటీసీ రావుల రాంబాబు యాదవ్,బిఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ గౌస్, యువ నాయకులు దుబ్బ శివాజీ, పిఈటి రాంబాబు, మరియు గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.

## నూతన కాంగ్రెస్ మండల అధ్యక్షునికి సన్మానం

**ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ**



మర్రిగూడ మండలం యరగండ్లపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రిగూడ మండల నూతన అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్ ను యూత్ నాయకులు పొలాగోని శేఖర్ గౌడ్, సూరగోని శ్రీనివాస్,ఒంగూరి మల్లేష్ మరియు గొడ్డటి శ్రీను శాలువాతో సన్మానించి, స్వీట్ తినిపించడం జరిగింది. ఈకార్యక్రమంలో జమ్ముల వెంకటేష్ పాల్గొనడం జరిగింది.

# ఐసిడిఎస్ ప్రాజెక్టు అనుముల మండలంలో పోషణ పక్వాడ ప్రోగ్రాం

ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్/ నాగార్జున సాగర్ నియోజక వర్గం/ అనుముల

నల్లగొండ జిల్లా అనుముల మండలం అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ లో భాగంగా అనుముల , హాలియా,సెక్టార్ పరిధిలో పేరూరు, పంగవానికుంట, పంగవానికుంట తండా, గ్రామాలలో ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి నెలలో పోషణ పక్వాడ ప్రోగ్రాం చేయడం జరుగుతుంది ఇందులో భాగంగా పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారి యొక్క పోషణ స్థాయిని మెరుగుపరచుటకు తల్లులకు కౌన్సిలింగ్ ఇవ్వడం ,అలాగే గర్భిణీ బాలింతలు మరియు పిల్లలకు రోజువారి సమతుల ఆహారము తీసుకోవాలనీ అన్ని రకాల చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు,ఆకుకూరలు కూరగాయలు పండ్లు,పిండి పదార్థాలు,మాంసకృతులు , క్రొవ్వు పదార్థాలు,ఎక్కువగా తీసుకోవాలని అలా తీసుకున్నప్పుడే పోషణస్థితి మెరుగ్గా ఉంటుందని,ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా ఉంటారని,ప్రతి రోజూ సమతుల ఆహారం తీసుకోవడం వలన,పిల్లలు వాళ్ళ వయసుకు తగిన ఎత్తు బరువు పెరుగుతారని గర్భవతులలో పోషణలోపాన్ని నివారించుట వలన ఆరోగ్యవంతమైన బిడ్డ పుడతారని ఆరోనెల లోపు పిల్లలకు తల్లిపాల ద్వారా సరిపడ పోషకాలు అందుతాయని ఆరో నెల నిండిన పిల్లలకు కూడా బాలా మృతం,మొదలు పెట్టాలని, అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించు పూర్వ ప్రాథమిక విద్యకు 3నుండి6 సంవత్సరాలలోపు పిల్లల్ని పంపించాలని పోషక ఆహారంతో పాటు ఆటపాటలతో విద్యను నేర్పించడం జరుగుతుందని చెప్పడం జరిగింది తదుపరి గర్భవతికి సీమంతం చేయడం జరిగింది, ర్యాలీ ప్రతిజ్ఞ చేసి, హ్యాండ్ వాష్ గురించి చెప్పడం జరిగింది, కార్యక్రమంలో,స్కూల్ హెచ్ ఎం వెంకటరెడ్డి,టీచర్స్ అలివేలు,పంచాయతీ సెక్రెటరీ సైదయ్య,అంగన్వాడిటీచర్స్, వనజా కుమారి,సోనీ,సునీత, మంగమ్మ ,నాగజ్యోతి, గోవిందమ్మ ,ఆశ, వెంకటమ్మ,మహిళలు పిల్లలు పాల్గొన్నారు





## మునిసిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అభిగౌడ్



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ కు నూతనంగా వచ్చిన జనగామ మునిసిపల్ కమిషనర్ పి.వెంకటేశ్వర్లు ను ఎన్.ఎస్.యూ.ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ మర్యాదపూర్వకంగ కలిసి వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు అభీగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలాగా చూడాలని తెలిపామన్నారు.జనగామ లో ప్రజలకు ఉన్నటువంటి సమస్యలు రోడ్డు,మురికి కాలువలు లాంటి సమస్యలు ఏమున్న చొరవ తీసుకొని ప్రజల ఇబ్బందులను తీర్చాలని కోరారు.ఈ కార్యక్రమం లో పాలకుర్తి నియోజకవర్గ నాయకులు రాజేందర్ నాయక్,జనగామ పట్టణ అధ్యక్షులు కార్తిక్,లింగాలఘనపురం మండల అధ్యక్షులు ధీరజ్ గౌడ్,పవన్ పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల సరళి పరిశీలన



-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారం నుంచి ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షల సరళిని జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం (41) పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.మొత్తం (6698) మంది విద్యార్థిని,విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని,అలాగే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాల్లో విద్యుత్,తాగునీరు, మరుగుదొడ్లు,తదితర సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు.అదే విధంగా హెల్త్ క్యాంపులోని మందులను పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ మేరకు పరీక్షా కేంద్రాల వద్ద (144) సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు.అనంతరం సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.అలాగే రిజిస్టర్ లను తనిఖీ చేసి పేపర్ కౌంటింగ్,సంబంధిత వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను ఎస్కార్టుతో భద్రంగా తరలించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులను ఆయన ఆదేశించారు.ఈ తనిఖీలో ఆయన వెంట జిల్లా విద్యా శాఖ అధికారి రాము,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో మహా అన్నదాన కార్యక్రమం



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

ఓడపల్లి శాంతాదేవి నాగభూషణం దంపతుల 30వ పెళ్లి రోజు సందర్భంగా వారి అల్లుడు కూతురు పొల్కం ఇందు స్నాప్పీల్ లు జనగామ పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్,ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ప్రజలు యువత వారి యొక్క పుట్టినరోజు,పెళ్లి రోజు వేడుకలు మరియు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలిని తీర్చి జరుపుకోవడం వల్ల భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా భాగస్వాములు అవుతున్నారని ప్రజలు వారి వారి గ్రామాలలో పట్టణాలలో నిలువ నీడలేని నిరాశ్రయులకు అనాథలకు తోచినంత ఆహారాన్ని,ఎండాకాలం దృష్ట్యా నీటిని ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు.అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన దాతలకు అమ్మ ఫౌండేషన్ టీం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు పండుగ నరేష్,బింగి నరసింహులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## కుమ్మరి కార్పొరేషన్ ను ఏర్పాటు చెయ్యాలి

కుమ్మరి సంఘం యువజన నాయకులు సేవర్తి మధు

ప్రజా గొంతుక ప్రతినిధి/యాదాద్రి భువనగిరి:



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాగానే అన్ని కులాలకు,కుల వృత్తి ల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలలో బీసీ కులాలలో కేవలం 14 కులాలకు ఏర్పాటు చేసినప్పటికి అందులో కుమ్మరి కులం లేకపోవడం దురదృష్టకరం అని యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం యువజన నాయకులు సేవర్తి మధు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతివృత్తిల ఆధారం పై జీవనం కొనసాగిస్తున్న కుమ్మరి కళాకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.లేనియెడల కుమ్మరులు అంత ఏకం అయి రానున్న రోజులల లోపెద్ద ఎత్తున ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమం చేపడుతామని ప్రభుత్వం ను హెచ్చరిస్తున్నామన్నారు.

## బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ని కలిసిన యువజన కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్



-వంగాల వెంకన్న గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా.వలిగొండ మార్చ్ 18 ప్రజా గొంతుక. ప్రతినిధి

బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన నూతి శ్రీకాంత్ గౌడ్ నీ హైదరాబాద్ లోని తన నివాసంలో యువజన కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ వంగాల వెంకన్న గౌడ్, ఓబిసి యాదాద్రి భువనగిరి జిల్లా కో ఆర్డినేటర్ మారగోని విష్ణు గౌడ్, లు సోమవారం ఆయన ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో బొడిగే అరవింద్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగర్ మంగ్లీ కారు ప్రమాదం.తృటిలో బయటపడ్డా మంగ్లీ

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి



పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా శాంతి వనంలో ప్రపంచ ఆధ్యాత్మిక మహోత్సవానికి మంగ్లీ హాజరయ్యారు. ఆ కార్యక్రమం ముగించుకుని ఇంటికి బయలుదేరారు. అర్ధరాత్రి సమయంలో మేఘ్‌రాజ్, మనోహర్‌తో కలిసి మంగ్లీ కారులో హైదరాబాద్-బెంగళూర్ జాతీయ రహదారి మీదుగా ఇంటికి పయనమయ్యారు. మార్గ మధ్యలో శంషాబాద్ మండలం తొండుపల్లి వంతెన వద్దకు రాగానే కర్ణాటకకు చెందిన ఓ డీసీఎం వెనక నుంచి వేగంగా వచ్చి వీరి కారును ఢీకొట్టింది.లి ఈ ఘటనలో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. డీసీఎం డ్రైవర్ మద్యం మత్తు కారణంగానే ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం పెద్ద జాతర టెంకాయల వేలంపాట



దేవాలయ కార్య నిర్వహణధికారి.. జి. సుధాకర్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల పరిధిలోని

శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం పాంబండ పుణ్యక్షేత్రంలో సదరు దేవస్థానంకు సంబందించిన పెద్ద జాతర టెంకాయల బహిరంగ వేలంపాటను దేవాలయ కార్య నిర్వహణధికారి జి. సుధాకర్, చైర్మన్ నర్సమ్మ రాములు,పాలక వర్గం ఆధ్వర్యంలో నిర్వహించినారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పెద్ద జాతర టెంకాయల వేలం పాటను కాశమోని మల్లేష్ తండ్రి సాయన్న గ్రామం బండ వెలికిచర్ల, కుల్కచర్ల మండలం,జిల్లా వికారాబాదు వారు రూపాయలు 5,71,000-/- అక్షరాల ఐదు లక్షల డెబ్బయి ఒక్క వేయి రూపాయలకు దక్కించుకున్నారు. ఈ విషయాన్ని దేవాలయ కార్యనిర్వహణాధికారి జి. సుధాకర్, దేవాలయ చైర్మన్ జి.నర్సమ్మ, రాములు తెలిపారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం జిల్లెలగూడ, బాలాపూర్ మండలం రంగారెడ్డి జిల్లా, కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు, దేవాలయ అర్చకులు పాండు శర్మ, దశరథం, వివిధ గ్రామాల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దళితులకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలి. అల్లాడి డిమాండ్.



ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

స్థానిక ఎంపీ కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం పుట్టరవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న రాజకీయంగా దళితుల తలరాతలు మారటం లేదని, అగ్ర కులపరిపాలనసాగుతుందని,ఎక్కువ మెజార్టీ ఉన్న దళితులకి పార్టీలో ప్రాధాన్యత ఇవ్వకుండా చిన్న చూపు చూస్తున్నారని, దళితుల ఓట్లతో ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకొని దళితులను చిన్నచూపు చూడడం దారుణమని అన్నారు. దళితులు ఓట్లు వేయడానికి తప్ప రాజకీయానికి పనికి రారా అని ప్రశ్నించారు. దళితుల పార్టీ అని చెప్పుకునే పార్టీలో కూడా దళితులకు ప్రాధాన్యత ఇవ్వకుండా మోసం చేయడం బాధాకరమని, గత ప్రభుత్వ మాదిరిగానే ఆధిపత్య కులాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం, ఈ ప్రభుత్వంలో కూడా కొనసాగడంబాధాకరమని,తెలంగాణలో జనాభా లేని కులాలకు ఎక్కువ నామినేట్ పోస్టులు ఇచ్చి అధిక జనాభా ఉన్న దళితులకు ఒక నామినేట్ పోస్ట్ ఇచ్చి అవమానించడం సరైన పద్ధతి కాదని, ప్రభుత్వం దళితుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని,జనాభాకు అనుగుణంగా నామినేట్ పోస్టులను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో కనకరాజు, మురికి శీను ,కుసినిమంజువాని, జయమ్మ, సుహాసిని, రాణి , సువర్ణ,రాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## దుపెల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బొమ్మగాని మారయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మార్చి 18 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని దుప్పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బొమ్మగాని మారయ్యను కార్యదర్శిగా కన్నెబోయిన శంకరయ్యను గ్రామ మాజీ సర్పంచ్ గాధగోని శోభారాణి అధ్యక్షతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలి



ప్రజా గొంతుక గద్వాల టౌన్..................

ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని, ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి బి.యం. సంతోష్ కోరారు. సోమవారం ఆయన తన ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో నాగూర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను వివరిస్తూ, పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈనెల 16న షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు. రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు "సువిదా" పోర్టల్ ద్వారా అనుమతులు పొందవచ్చని తెలిపారు. పత్రికలలో ప్రకటనల కోసం ఎం.సి. ఎం.సి. ద్వారా అనుమతులు పొందాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమణలపై "సి" విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలియజేశారు. చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ముసిని వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

